


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







## ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో చారిత్రాత్మక సంచలనం

భారత ప్రధాని **శ్రీ నరేంద్ర మోడీ గారు**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు **శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

జనసేన అధినేత **శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

తిరుగులేని ప్రజానాయకులు పాల్గొంటున్న

## భారీ బహిరంగ సభ

**ప్రజాగళం స్థలం**
ప్రసన్నాంజనేయ స్వామి గుడి వద్ద
బొప్పూడి, చిలకలూరిపేట మండలం

**తేదీ :** మార్చి 17, 2024
మధ్యాహ్నం 4 గంటలకు

## లక్షలాదిగా తరలిరండి!

ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించుకుందాం.. విధ్వంసం నుండి వికాసానికి అడుగేద్దాం



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

నిరుద్యోగులకు వెలుగులు పంచాల్సిన ఏపీపీఎస్సీ చీకట్లు నింపింది. నిక్కచ్చిగా వ్యవహరించిన ఉదయ్‌భాస్కర్‌ను మెడపెట్టి బయటకు పంపారు. అవగాహన లేని అనర్హులకు ఏపీపీఎస్సీలో చోటు కల్పించారు. జగన్‌కు అనుకూలంగా వ్యవహరించిన గౌతమ్ సవాంగ్‌ను నియమించారు. 2018లో గ్రూప్-1 ఉద్యోగాల నోటిఫికేషన్‌లో అవినీతే రాజ్యమేలింది. గౌతంగ్ సవాంగ్ వచ్చాక మళ్లీ వాల్యుయేషన్‌కు దురాలోచనకు తెరలేపారు. - నారా చంద్రబాబునాయుడు

నేతలకు చంద్రబాబు బుజ్జగింపు
- రాజకీయ భవిష్యత్‌పై హామీ
6

చరిత్రలో నిలిచేలా బొప్పూడి సభ
ఆహ్వాన కమిటీ సమావేశంలో నిర్ణయం
8

అచ్చెన్నాయుడి సంతకం ఫోర్జరీచేసి ఫేక్ ప్రచారం
- సీఐడీకి వర్ల రామయ్య ఫిర్యాదు
7

## గ్రూప్ 1 కుంభకోణంలో

# ప్రధాన దోషి జగన్‌రెడ్డే!

- తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- గౌతమ్ సవాంగ్, సీతారామాంజనేయులు దారుణాలకు పాల్పడ్డారు
- రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ
- యువత తెగించి తిరగబడాలి
- అధికారంలోకి వచ్చాక దోషులందర్నీ శిక్షిస్తామన్న చంద్రబాబు

2




### జగన్‌రెడ్డికి రాజకీయ సమాధి కట్టాలి

- పిన్నమ్మ తాళిని తెంపిన వ్యక్తికి ఓటేయ్యాలా?
- స్కామ్ చేసే ఉద్దేశ్యంతోనే ప్రతి స్కీమ్‌కు రూపకల్పన
- ముస్లింల రిజర్వేషన్లను కాపాడతామన్న చంద్రబాబు

- వివరాలు 2 పేజీలో..

### ముస్లింలకు తీరని ద్రోహం చేసింది జగనే

- ముస్లింల పథకాలు రద్దు చేశాడు... దాడులు చేయించాడు
- బీజేపీతో పొత్తుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలి
- పొత్తులో నేతల త్యాగాలు వృథాకావు
- చరిత్రలో నిలిచేలా చిలకలూరిపేట సభ
- నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు

3

62 కౌంట్‌డౌన్ **కామెంట్రీ**



అంతఃకరణశుద్ధిగా అంటే అర్థం తెలుసా జగనన్నా! మా నాన్న మీ బాబాయిని చంపినోళ్లను, చంపించినోళ్లనూ రక్షిస్తావా? చేయిపట్టి నడిపించిన వ్యక్తిని పొట్టనబెట్టుకున్న నిన్ను ఏమనాలి? ఎలా చూడాలి?: సునీత ఆవేదన

ఐదుకోట్ల ఆంధ్రులను
ఐదేళ్లుగ సంపినోడు..!
చేయిపట్టి నడిపినట్టి
చిన్నాన్నను క్షమిస్తడా!!

అన్నన్నా జగనన్నని
పొగిలి పొగిలి ఏడ్చె చెల్లి!
ముసిముసిగా నవ్వుతోంది
జాలిలేని ఊసరవెల్లి!!

ఆ పాపం ఈ శోకం
కాకపోదు పెనుశాపం!
అక్క చెల్లి ఆత్మక్షోభ
చేర్చునుగా పాతాళం!!

వెనుతిరిగితె ఏమున్నది
చెప్పుకోను నీకు కీర్తి..!
తరతరాలు చదువుకోవ
నువు రాసిన విష-స్మృతి!!

-మహాదేవ

## సువర్ణాక్షరాలతో లిఖించేలా

# బొప్పూడి ప్రజాగళం

- సభను విజయవంతం చేయాలని కూటమి నేతల పిలుపు
- నేడు ఎన్నికల షెడ్యూల్ విడుదలతో జగన్ అరాచక పాలనకు ముగింపన్న నేతలు
- సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించిన అచ్చెన్నాయుడు, మనోహర్, పాతూరి, నేతలు

5



**ప్రతిష్ఠాత్మకంగా బొప్పూడి సభ**

5

## రక్తసిక్తమైన జగన్ పార్టీని

# ఓడించాలి!



- ప్రజలకు పిలుపునిచ్చిన వివేకా కుమార్తె సునీత, భార్య సౌభాగ్యమ్మ
- అంతఃకరణ శుద్ధి అంటే తెలుసా జగనన్నా అని నిలదీసిన సునీత
- నా భర్త హంతకుల్ని జగన్ కాపాడుతున్నారన్న సౌభాగ్యమ్మ
- వివేకా భార్య, కుమార్తె పిలుపుతో కడప జిల్లాలో ప్రకంపనలు

3

# పేదరికం లేని మంగళగిరి నా కల

- గెలిచాక పేదలకు 20 వేల ఇళ్లు
- యువనేత నారా లోకేష్ స్పష్టీకరణ
- యువనేత సమక్షంలో పార్టీలోకి భారీగా చేరికలు
- మంగళగిరిలో కొనసాగుతున్న వలసల పర్వం

- వివరాలు 4 పేజీలో..

## నేడే ఎన్నికల షెడ్యూల్

- వివరాలు 15 పేజీలో..

# గ్రూప్ 1 కుంభకోణంలో ప్రధాన దోషి జగన్‌రెడ్డే!

- గ్రూప్ 1 కుంభకోణంలో ప్రధాన దోషి జగన్‌రెడ్డే!
- తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- గౌతమ్ సవాంగ్, సీతారామాంజనేయులు దారుణాలకు పాల్పడ్డారు
- రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ
- యువత తెగించి తిరగబడాలి
- అధికారంలోకి వచ్చాక దోషులందర్నీ శిక్షిస్తామన్న చంద్రబాబు




అమరావతి, చైతన్యరథం: ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడి యువత గొంతు కోశారని, ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డినే ప్రధాన దోషి అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. క్రూర మృగాల మాదిరిగా జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, గౌతమ్ సవాంగ్, సీతారామాంజనేయులు కలిసి యువత జీవితాలను నాశనం చేశారని అన్నారు. యువత భవిష్యత్‌తో ఆడుకున్న జగన్‌రెడ్డికి పాలించే అర్హత లేదన్నారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై రాష్ట్ర గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని, ఆయన్ను తమ పార్టీ బృందం కలిసి.. కారుకులపై చర్యల తీసుకోవాలని కోరుతుందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా మూడుసార్లు పేపర్లను వాల్యూయేట్ చేసి యువత జీవితాలతో ఆడుకోవడమే కాక హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన గౌతంసవాంగ్, సీతారామాంజనేయులు ఐపీఎస్ పదవులకు అనర్హులని, వీరిద్దరితోపాటు సీఎం కార్యాలయంలో ఉన్న ధనుంజయ్‌రెడ్డిపైనా కూడా విచారణజరపాలని డిమాండ్ చేశారు.

### జగన్‌రెడ్డినే ప్రధాన దోషి

ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు చేసేందుకు తాడేపల్లి కొంప నుంచే ఆదేశాలు వెళ్లాయని అన్నారు.ఇది ఉద్దేశ్యపూర్వకంగా పక్కా ప్రణాళికతో తాడేపల్లి కొంప నుంచి జరిపిన కుంభకోణమని అన్నారు. ఇందులో జగన్‌రెడ్డినే ప్రధాన దోషి అని అన్నారు. ఏపీపీఎస్సీలో అక్రమాలను హైకోర్టు నిగ్గు తేల్చిన తర్వాత ఆ తీర్పుపైన అప్పీలుకు వెళతామని ప్రకటించడం దోషులను కాపాడడానికే అన్నారు. యువత జీవితాలతో ఆడుకొని, వారిని ఆత్మహత్యలు చేసుకోవాల్సిన స్థితిలోకి నెట్టిన ఈ క్రూర మృగాలను మనుషులని అనలేమని, వింత జంతువులన్నా తక్కువేనని, ఏమని పిలవాలో అర్థం కావడం లేదని అన్నారు. జగన్‌రెడ్డి బృందం చేసిన అక్రమాలకు బయపెట్టేందుకు గ్రూప్ వన్ అభ్యర్థులు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ఐదేళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేశారని చెప్పారు. శుక్రవారం చంద్రబాబు ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షల వాల్యూయేషన్‌లో జరిగిన అక్రమాలను సాక్ష్యాలతో సహా వీడియో ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

### రాజకీయ పునరావాస కేంద్రంగా ఎపీపీఎస్సీ

చంద్రబాబు మాట్లాడుతూ ఏపీపీఎస్సీ బోర్డు ఛైర్మన్‌గా సరైన వారు ఉంటే అంతా సక్రమంగా నడుస్తుందని, కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సమర్థవంతంగా పనిచేస్తున్న ఛైర్మన్ ఉదయ్ భాస్కర్‌ను వేధించి బయటకు పంపేశారని చెప్పారు. ఆ తర్వాత డీజీపీగా పనిచేసిన కాలంలో కళంకిత చరిత్ర ఉన్న గౌతమ్ సవాంగ్‌ను తీసుకొచ్చి ఛైర్మన్‌గా నియమించారని, అక్కడ నుండి ఏపీపీఎస్సీలో విచ్చలవిడిగా అక్రమాలు చోటుచేసుకున్నాయని చెప్పారు. 22 ఏళ్ల పాటు టీడీపీ ప్రభుత్వాల హాయంలో ఏపీపీఎస్సీ నియామకాలకు సంబంధించి ఒక్క ఆరోపణ కూడా రాలేదని, సమర్థవంతులను బోర్డు మెంబర్లుగా పెట్టి ఎంతో పారదర్శకంగా పోస్టులు భర్తీ చేసామని చెప్పారు. కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గౌతమ్ సవాంగ్‌కు పునరావాసం కల్పించేందుకు ఛైర్మన్‌గా నియమించారని, అంతేకాక బోర్డు సభ్యులుగా ఎంత మాత్రం అర్హతలు లేని... వారి పార్టీ నేతలు, బంధవులైన సలాంబాబు, సుధీర్, సోనీవుడ్, సివి శంకర్‌రెడ్డి, సెలీనా లాంటి వ్యక్తులను జగన్‌రెడ్డి నియమించారని, ఏపీపీఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని ధ్వజమెత్తారు.

### అధికారంలోకి వచ్చాక దోషులను శిక్షిస్తాం

గ్రూప్ వన్ అభ్యర్థులు నానా కష్టాలు పడి ఐదేళ్ల పాటు పోరాటం చేసి హైకోర్టు ద్వారా అక్రమాలను రుజువు చేయలేకపోతే తాము అంతా సక్రమంగానే చేశామని ఈ దుర్మార్గులు రొమ్ము విరుచుకొని తిరిగేవారని అన్నారు. యువత ఆశలను నాశం చేసిన జగన్‌రెడ్డికి పాలించే అర్హత లేదన్నారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలన్నారు. తాము అధికారంలోకి రాగానే ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడ్డ అధికారులతోపాటు బోర్డు మెంబర్లపై కూడా చర్యలు తీసుకుంటాని, సమగ్ర విచారణ జరిపి జైలుకు కూడా పంపిస్తామని చంద్రబాబు చెప్పారు. దుర్మార్గుల పాలనలో ఎంత బరితెగింపు ఉంటుందో ఇదొక ఉదాహరణ అన్నారు. తాడేపల్లి కొంప నుంచి వచ్చిన ఆదేశాలతో గౌతమ్ సవాంగ్ అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని, కోర్టులు అంటే కూడా భయం లేనట్లుగా వ్యవహరించారని అన్నారు. రాష్ట్ర యువతకు జరిగిన అన్యాయం చూస్తుంటే బాధ, ఆవేదన కలుగుతున్నాయన్నారు. యువత ఆశలను చంపి, జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గాలను ఏం చేసినా తప్పులేదని, తెలియక తప్పు చేస్తే క్షమించవచ్చు..కానీ కావాలని యువత గొంతు నులిమే క్రూర మృగాలను క్షమించకూడదన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఎంపికై ప్రజలకు సేవ చేయాలన్నది కొందరి కలని, పేదరిక నిర్మూలన కోసం పనిచేయాలన్నది వారి ఆలోచన అని, అటువంటి వారి ఆశలన్నీ నాశనం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### యువత తిరగబడాలి

ఇన్నాళ్లా జగన్‌రెడ్డి అక్రమాలు, నిర్బంధాలను చూసి భయపడుతూ ఉన్న యువత, ప్రజలు ఇప్పటికైనా తెగించి తిరగబడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తమ భవిష్యత్తును రక్షించుకునేందుకు యువత అంతా రోడ్లపైకి రావాలన్నారు. జగన్‌రెడ్డి ఎవ్వరికీ భవిష్యత్తు లేకుండా చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అవినీతి, అక్రమాలకు, దాడులకు, తప్పుడు కేసులకు, అక్రమ అరెస్టులు నిత్యకృతమై పోయాయని అన్నారు. ఆంధ్రా యువత ప్రపంచమంతా తమ శక్తి సామర్థ్యాలను చాటుతుంటే రాష్ట్రంలో మాత్రం జగన్‌రెడ్డి యువత భవిష్యత్‌ను, ఆశలను నాశనం చేస్తున్నారని, ఇప్పటికైనా ఈ అన్యాయాలను ఎదిరించి బయటకు రాకుంటే రాష్ట్రం వదలిపెట్టి వెళ్లాల్సిన పరిస్థితేనని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డికి రాజకీయ సమాధి కట్టాలి

## పిన్నమ్మ తాళిని తెంపిన వ్యక్తికి ఓటేయ్యాలా? - స్కామ్ చేసే ఉద్దేశ్యంతోనే ప్రతి స్కీమ్‌కు రూపకల్పన

## ముస్లింల రిజర్వేషన్లను కాపాడతామన్న చంద్రబాబు



అమరావతి, చైతన్యరథం: రాష్ట్రాన్ని అన్ని రకాలగానూ సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి అసలు రాజకీయాలకే పనికిరాడని, ఈ ఎన్నికల్లో అతని పార్టీకి డిపాజిట్లు కూడా రాకూడదని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. జనం గెలవాలి... రాష్ట్రం నిలబడాలి అంటే జగన్‌రెడ్డికి మళ్లీ తిరిగి రాని విధంగా రాజకీయంగా సమాధి కట్టాల్సిందేనన్నారు. జాతీయ సర్వేల్లో టీడీపీ కూటమికి 20దాకా ఎంపీ స్థానాలు వస్తాయని చెబుతున్నారని, అది అది సరిపోదని, జగన్‌రెడ్డి లాంటి వాళ్లకు గట్టి గుణపాఠం చెప్పాలంటే క్లీన్ స్వీప్ జరగాలని అన్నారు. జగన్‌కు మద్దతు తెలిపే స్వయంప్రకటిత మేధావులు ఎంగిలి మెతుకులకు ఆశపడి సపోర్టు చేయువద్దని హితవు చెప్పారు. దుర్మార్గులను సపోర్టు చేస్తే పాముకు పాలు పోసినట్లే అవుతుందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అందరూ ముందుకు రావాలని, చిత్ర విచిత్రమైన లీలలు మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయని, లేని ఆస్తులు ఉన్నట్లు...ఉన్న ఆస్తులు లేనట్లు చూపిస్తారన్నారు. బాబాయిని గొడ్డలితో లేపేశాం.. అరెస్టులు కాకుండా కాపాడామని అనుకుంటున్నారని అన్నారు. 'ఇంటి దొంగను గుర్తించలేపోయాం. బాధల్లో ఉండి పట్టించుకోలేదు... జగన్ ఉదయం రావాల్సి ఉంది... సాయంత్రం వచ్చాడు. హెలికాప్టర్ అరగంటలో వెళ్లాల్సిన వ్యక్తి రోడ్డు ప్రయాణంలో సాయంత్రానికి వచ్చాడు. హత్యపై కోర్టుకు వెళ్లాలి.. సీబీఐ విచారణ అడగాలన్నప్పుడు వద్దు అని జగన్ చెప్పాడు. దీంతో మాకు అవమానం కలిగింది. భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిని జగన్ కాపాడారు. హత్యలో జగన్, భారతి, అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాత్ర ఉంది...వైసీపీకి ఓటేయొద్దు. తాము పోరాడుతుంటే అల్లుడు, చెల్లెలుపై కేసులు పెట్టి వేధిస్తున్నారు' అని వివేకానందరెడ్డి సతీమణి సౌభాగ్యమ్మ అన్నారని చంద్రబాబు తెలిపారు. మానవత్వం ఉండే ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అబద్ధాల కోరును ప్రజలు నమ్మాలా అని ప్రశ్నించారు. పిన్నమ్మ తాళిని తెంపిన వ్యక్తికి ఎవరైనా ఓటేస్తారా అని అడిగారు. ప్రతి స్కీమ్ రూపకల్పన వెనుక స్కామ్ చేసే ఉద్దేశమేనని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఇప్పటికి 12 లక్షల కోట్లకు అప్పు చేరిందని, ఇక అప్పులు ఇచ్చేవాళ్లు లేక రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెడుతున్నారని చెప్పారు.

### ముస్లింల రిజర్వేషన్లు కాపాడతాం

సిఏఏ అమలుపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు బదులిస్తూ 'ఏ దేశానికి వెళ్లినా సిటిజన్ షిప్ అవసరం. ఎప్పుడో ఒకసారి సిటిజన్ షిప్ తీసుకోవాల్సిందే. ఇది రాజకీయం చేయాలనుకుంటే రాజకీయం అవుతుంది. అభద్రతాభావం ఎవరికి ఉంటుంది..దొంగతనంగా వచ్చేవారికి ఉంటుంది. ఉద్యోగాల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి...వాటిని మేం కాపాడుతాం. ముస్లింలలో పేదలు, వెనకబడిన వారు ఉన్నారు..వారికి చేయూత ఇవ్వడం మా బాధ్యత. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ దేశాలు...ఇలా ఏ దేశంలో అయినా రూల్స్ ప్రకారం సిటిజన్ షిప్ ఉంటుంది. దేశం కోసం ఆలోచించే వ్యక్తులు కొన్నికొన్ని ఆమోదించాలి" అని అన్నారు. పొత్తు పెట్టుకున్నాక పార్టీలో చిన్నచిన్న సమస్యలు వస్తాయని, వాటిని తామే పరిష్కరించుకుంటామని, మూడు పార్టీల నేతలు, కార్యకర్తలను కూడా మేము కోరుతున్నామని, రాష్ట్రాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. తమ పార్టీలో కూడా కేసులకు గురై పోరాడిన వారిలో కూడా కొంత మందికి సీట్లు రాలేదని, వారిలో కూడా బాధ, ఆవేదన ఉంటుందన్నారు. 2014-19 మధ్య కేంద్రం నుండి హోదా తప్ప అన్ని పనులు జరిగాయని, అమరావతికి రూ.2,500 కోట్ల నిధులు, పోలవరంతో పాటు రోడ్లు వేశారని, నరేగా నిధులు బ్రహ్మాండంగా వినియోగించుకున్నామని చంద్రబాబు చెప్పారు.

చైతన్యరథం

# ముస్లింలకు తీరని ద్రోహం చేసింది జగనే

◆ ముస్లింల పథకాలు రద్దు చేశాడు... దాడులు చేయించాడు ◆ బీజేపీతో పొత్తుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలి

◆ రాష్ట్ర భవిష్యత్తు కోసమే మూడు పార్టీల పొత్తు ◆ పొత్తులో నేతల త్యాగాలు వృథాకావు ◆ ఎమ్మెల్సీలుగా, ఛైర్మన్లుగా అవకాశం ఇస్తాం

◆ చరిత్రలో నిలిచేలా చిలకలూరిపేట సభ ◆ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): బీజేపీతో పొత్తు ప్రకటన అనంతరం వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని, పూర్తి స్థాయిలో దాన్ని తిప్పికొట్టాలని పార్టీ నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు. ముస్లింలకు జగన్ ఏమీ చేయలేక మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్లు కాపాడింది టీడీపీనే అని, పార్టీ తరపున నాడు న్యాయస్థానంలోవాదించేందుకు న్యాయవాదులను నియమించామని గుర్తు చేశారు. పార్టీ నేతలతో శుక్రవారం చంద్రబాబునాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...'మతసామరస్యాన్ని కాపాడామన్నారు. ఉర్దూ యూనివర్శిటీ, హజ్ హౌస్‌ల నిర్మాణంతో పాటు ఉర్దూ భాషను రెండో అధికారిక భాషగా చేశాం. పండుగ సమయంలో రంజాన్ తోఫాతో పాటు, దుల్హన్ పథకంతో ముస్లింలను ఆదుకున్నాం. టీడీపీ ముస్లింల కోసం తీసుకొచ్చిన 10 పథకాలను జగన్ రద్దు చేశారు. వాలంటర్లను ఇంటింటింటికీ పంపి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు...దాన్ని పూర్తి స్థాయిలో ఎండకట్టాలి. రాష్ట్రంలో అన్ని వర్గాలు జగన్ చేతల్లో వంచనకు గురయ్యాయి. సామాజిక న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీనే. కావాలనే కొన్ని కులాలను జగన్ ఎదగనీయకుండా అణగదొక్కారు. చిలకలూరి పేట సభను చారిత్రాత్మకంగా నిర్వహించబోతున్నాం. పొత్తు ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి అన్న సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నాం. ఎవరికి ఎన్ని సీట్లు అనేది ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడం అందరి బాధ్యత. పొత్తులో భాగంగా ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ఉండాలి. ఎవరూ తక్కువ కాదు...ఎక్కువ కాదు. సమష్టి నాయకత్వం, పద్ధతి ప్రకారం నడుస్తున్నాం. పొత్తులో భాగంగా టీడీపీపై పవిత్రమైన బాధ్యత ఉంది. మూడు పార్టీల నేతలు ఏకతాటిపైకి రావాలి. జగన్ అరాచకాలతో రాష్ట్రం విధ్వంసం అయింది. కేంద్రసాయం ఉంటే రాష్ట్రాభివృద్ధికి నిధులు వస్తాయి. కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రచారంలో ఎవరు ముందుంటారో వారిదే యుద్ధంలో పైచేయి అవుతుంది. జాతీయ మీడియా సర్వేలతో మనమే గెలుస్తామని తేలిపోయింది. 20 పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని చెబుతున్నారు..మరింత కృషి చేస్తే 25కు 25 గెలుస్తాం. దొంగ ఓట్లు పడటానికి అవకాశమే ఉండకూడదు. జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనపైనే ఉంది. ప్రతి ఒక్కరూ ఐదేళ్లుగా ప్రాణాలకు తెగించి పోరాడారు. సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలు, ఛైర్మన్లుగా అవకాశం కల్పిస్తాం. ఎవరి త్యాగాలూ వృథాకావు అని చంద్రబాబు అన్నారు.

# రక్తసిక్తమైన జగన్ పార్టీని ఓడించాలి!



- ప్రజలకు పిలుపునిచ్చిన వివేకా కుమార్తె సునీత, భార్య సౌభాగ్యమ్మ
- అంత:కరణ శుద్ధి అంటే తెలుసా జగనన్నా అని నిలదీసిన సునీత
- నాన్నను మేమే చంపివుంటే పట్టించి నగదు బహుమతి అందుకోండి
- రక్తపు మరకలు వదిలించుకోవాలంటే వైసీపీ నుంచి బయటికి రావాలి
- నా భర్త హంతకుల్ని జగన్ కాపాడుతున్నారన్న సౌభాగ్యమ్మ
- రాష్ట్రానికి మంచి పాలకుడు రావాలన్న వివేకా సతీమణి
- వివేకా భార్య, కుమార్తె పిలుపుతో కడప జిల్లాలో ప్రకంపనలు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి, భార్య సౌభాగ్యమ్మ వివేకా హత్య జరిగిన తీరు, అనంతర పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తూ.. ఈ మొత్తం వ్యవహారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. శుక్రవారంనాడు కడపలో జరిగిన వివేకా స్మారక సభలో సునీత తన బాధను, ఆందోళనను వ్యక్త పరచగా సౌభాగ్యమ్మ ఒక ప్రముఖ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఓటు వేయాలని వారిద్దరు ప్రజలకు పిలుపునిచ్చారు.

### రక్తపుధారల్లో వైసీపీ పునాదులు

తన తండ్రి వివేకానందరెడ్డి మృదు స్వభావాన్ని, మంచితనాన్ని, వ్యక్తిత్వాన్ని పెదనాన్న రాజశేఖర్ రెడ్డితో ఆయనకు ఉన్న ఆత్మీయతను గుర్తు చేసుకున్న సునీత వివేకా హత్య జరిగిన విధానాన్ని, హంతకులకు లభిస్తున్న రక్షణను వివరిస్తూ తన మనో వేదనను బహిర్గతం చేశారు. వైఎస్ కుటుంబం కోసం నిరంతరం పనిచేసిన వివేకా గతాన్ని మరచిపోయారా అని హత్య సూత్రధారులను సునీత ప్రశ్నించారు. అన్నం పెట్టిన చేతిని నరకటం..వివేకా వ్యక్తిత్వం మీద బురద జల్లడం దారుణమని ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. గొడ్డలి వేటుకు చిందిన వివేకా రక్తం.. కోడికత్తి రక్తంలో వైసీపీ పునాదులు ఉన్నాయని సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ పాపంలో భాగస్వాములు కాకుండా ఉండాలంటే వారంతా పార్టీని వదలి బయటికిరావాలని కూడా ఆమె పిలుపునిచ్చారు. వివేకా ఆత్మసాక్షిగా సంకల్పం తీసుకొని, పవిత్రమైన మన ఓటు ద్వారా.. చెడు మీద మంచి, అబద్ధంపై నిజం, అన్యాయంపై న్యాయం గెలుస్తుందని నిరూపించాలని ఎంతో ఆవేదనతో సునీత విజ్ఞప్తి చేశారు.

### అంత:కరణ శుద్ధి అంటే తెలుసా జగనన్నా?

తన తండ్రి వివేకానందరెడ్డికి అంత కీడుఎలా తలపెట్టారని ఆలోచిస్తున్నప్పుడే జగనన్న సీఎం అయ్యారని, ప్రజలందరికి న్యాయం చేస్తానని ఆయన ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఎంతోగర్వించామని..అయితే నేడు 'అంత:కరణ శుద్ధిగా'అంటే అర్థం తెలుసా జగనన్నా అని సునీత నిలదీశారు. వివేకాను చంపినవారికి, చంపించిన వారికి శిక్షపడేలా చేయాల్సిన బాధ్యత ఉండి కూడా హత్య జరిగి ఐదేళ్లయినా హంతకులకు శిక్షపడేలా ఎందుకు చేయలేదని, ప్రమాణాన్ని ఎందుకు నిలుపుకోలేదని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని సునీత నిలదీశారు.

### మేమే హంతకులమైతే ఎందుకు చర్యలు తీసుకోలేదు?

నేరస్థులకు శిక్ష పడాలని పోరాడుతున్న నాపై నిందలు మోపటం న్యాయమా? నా కుటుంబానికి వివేకా హత్యతో సంబంధం ఉందని చెప్పటం మీకు ఎబ్బెట్టుగా లేదా? అధికారంలో ఉండి ఇలాంటి ఆరోపణలు చేయడమేంటి? పక్షపాతం లేకుండా వ్యవహరిస్తానని ప్రమాణం చేసిన మీరు మమ్మలను పట్టించి.. హంతకులను పట్టించినవారికి లభించే రూ.5 లక్షలు బహుమతి పొందవచ్చుకదా అని సునీత అన్నారు. సాక్షి పత్రికలో మాపై పదేపదే నిందలు మోపుతూ వార్తలు రాస్తున్నారు.. ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండని సాక్షి ఛైర్మన్ భారతికి సునీత విన్నపం చేశారు. ఆధారాలు ఉండి పోలీసులు ఇవ్వకపోవటం నేరమని ఆమె అన్నారు.

### నా భర్త హంతకుల్ని జగన్ కాపాడుతున్నారు: సౌభాగ్యమ్మ

తన భర్త వివేకానందరెడ్డి హంతకుల్ని జగన్ కాపాడుతున్నారని.. ఇంటి శత్రువును ఆలస్యంగా గుర్తించా మని వివేకా భార్య సౌభాగ్యమ్మ ఒక ప్రముఖ దినపత్రికలో శుక్రవారంనాడు ప్రచురితమైన ఇంటర్వ్యూలో సంచ లన వ్యాఖ్యలు చేశారు. హత్య గురించి జగన్‌కు ఆరోజు ఉదయమే తెలిసినా సాయంత్రం వరకు శవం వద్దకు రాకపోవటాన్ని ఆమె ఎత్తి చూపారు. విచారణలో జరుగుతున్న జాప్యం, నిందితులకు లభిస్తున్న రక్షణ, న్యాయం కోసం పోరాడుతున్న కూతురు సునీత ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా మాట్లాడుతూ సౌభాగ్యమ్మ తన ఆందోళనను వెలిబుచ్చారు.

2017లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకాను ఓడించారని, ఎన్నో ఇబ్బందులు పెట్టి పక్కకు తోసేయా లని భావించారని.. ఆ కక్షను గ్రహించలేకపోయామని సౌభాగ్యమ్మ బాధతో అన్నారు. వైఎస్ఆర్ ఉన్నంత వరకు తమ మధ్య అనుబంధాలు బాగానే ఉన్నాయని.. ఆయన మరణించాకే కుట్రలు, కుతంత్రాలు మొదలయ్యాయని ఆమె అన్నారు.



వివేకా స్మారకసభ పెట్టుకోవటానికి మాకే పులివెందులలో కల్యాణమండపం దొరక్కుండా చేశారని, అందుకని కడపకు మార్చుకోవాల్సి వచ్చిందని.. మా పరిస్థితే అలా ఉంటే ఇక సామాన్యుల మాటేంటని సౌభాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

### రాష్ట్రానికి మంచి పాలకుడు రావాలి

జగన్‌రెడ్డి పాలన బాగా లేదు.. ప్రజావేదిక కూల్చేసినప్పుడే ఏంటీ పరిపాలన అనుకున్నాను. వచ్చే ఎన్నిక ల్లోనైనా మంచి నాయకుడు పాలకుడిగా రావాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలకు మంచి పరిపాలన అందిం చే ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటున్నానని వివేకా సతీమణి సౌభాగ్యమ్మ స్పష్టం చేశారు.

నేను ఏదీ కోరుకోలేదు.. రాజకీయ ప్రవేశంపై సమ యాన్ని బట్టి నిర్ణయం తీసుకుంటాను.. జగన్‌కు ఓటు వేయొద్దని నా కుమార్తె సునీతతోపాటు నేనూ పిలుపు నిస్తున్నానని సౌభాగ్యమ్మ స్పష్టం చేశారు.

జగన్‌కు ఓటు వేయొద్దంటూ వివేకా భార్య, కుమార్తె ఇద్దరూ స్వయంగా పిలుపు ఇవ్వటం కడప జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# పేదరికం లేని మంగళగిరి నా కల

- గెలిచాక పేదలకు 20 వేల ఇళ్లు
- ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కులతో పట్టాలు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టీకరణ
- యువనేత సమక్షంలో పార్టీలోకి భారీగా చేరికలు
- మంగళగిరిలో కొనసాగుతున్న వలసల పర్వం



మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న యువనేత నారా లోకేష్ నినాదంతో నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరికి పట్టణం 16, 19, 20వ వార్డులకు చెందిన 75 కుటుంబాలు, ఆత్మకూరుకు చెందిన 25 కుటుంబాలు శుక్రవారం టీడీపీలో చేరాయి. వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరి పట్టణానికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయి ప్రసాద్, చిక్కా బాలసూర్య కుమార్, వాకా మాధవ్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు, బట్టు శివానందశాస్త్రి, చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దామర్ల శివశంకర్, వీరస్వామితో పాటు 25 కుటుంబాలు, ఆత్మకూరు నుండి పులివర్తి సుందరయ్య ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుపంటి ప్రేమ్ కుమార్, వేమూరి ప్రభుదాస్ తోపాటు 30 కుటుంబాలు లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షుడు తోట పార్థసారధి, మంగళగిరి పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు రియాజ్, మల్లవరపు వెంకట్, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**ఓడినా ప్రజల్లోనే ఉండి సేవ చేస్తున్నా!**

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో నేను 18 రోజుల ముందు మంగళగిరి వచ్చాను. ఓడిపోయినా ప్రజల్లోనే ఉంటూ సొంత నిధులు వెచ్చించి సేవ చేస్తున్నా. మంగళగిరిలో వరుసగా రెండుసార్లు వైసీపీని గెలిపించినా కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. నేను చిరువ్యాపారులకు నాలుగేళ్లుగా తోపుడు బండ్లు ఇస్తుంటే, వారు ఎన్నికల కోసం ఇప్పుడు ఇస్తున్నారు. పాదయాత్ర చేసే సమయంలో కూడా నా మనసు మంగళగిరిలోనే ఉంది. చంద్రబాబు జయహో బీసీ సభలో హామీ ఇవ్వగానే ఇప్పుడు యూ-1 జోన్ ఎత్తేశారు. ప్రభుత్వభూముల్లో ఇళ్లుకట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాల్సి ఉంది, రెండునెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ పట్టాలు ఇవ్వడమేగాక నియోజకవర్గంలో ఇల్లులేని పేదలకు 20వేల పక్కా ఇళ్లు నిర్మిస్తాం. రెండు సార్లు ప్రజలు ఆర్కేను గెలిపించారు... కానీ ఆయన ఇల్లు ఎక్కడుందో ఎవరికీ తెలియదు. నేను ఉండవల్లిలోనే ఉంటా, మా ఇంటి తలుపులు ఎప్పుడు తీసే ఉంటాయి. మన నాయకులు కూడా అందుబాటులో ఉంటారు. మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ నావద్ద ఉంది. ఈ సారి నాకు అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటానని లోకేష్ పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగాయి. బులుగు బటన్ నొక్కి 10 రూపాయలు పేద ప్రజల ఎకౌంట్లలో వేసి ఎర్ర బటన్ తో వంద రూపాయలు కొట్టేయడం జగన్‌కు వెన్నతోపెట్టిన విద్య. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పేదలపై భారం పడకూడదన్న ఉద్దేశంతో ఏనాడూ విద్యుత్ ఛార్జీలు పెంచలేదు, జగన్ అధికారంలోకి వచ్చాక 9సార్లు పెంచి రూ.50వేల కోట్లకు పైగా భారం మోపారని లోకేష్ దుయ్యబట్టారు.







## ఎరిక్షన్‌బాబుని గెలిపించండి... అభివృద్ధి చేసే బాధ్యత నాది

- యర్రగొండపాలెం నేతలతో లోకేష్
- టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నేతలు
- పసుపు కండువాకప్పి ఆహ్వానించిన నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నేతలు యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. శుక్రవారం నాడు పలువురు వైసీపీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఉండవల్లి నివాసం వద్దకు రాగా, వారందరికీ యువనేత లోకేష్ పసుపుకండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉంచి పార్టీలో చేరేవారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబును మంచి మెజారిటీతో గెలిపించి తమవద్దకు తీసుకురావాలని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. పుల్లల చెరువు మండల వైసీపీ కన్వీనర్ బోగులు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు చిన్నపురెడ్డి రమణారెడ్డి,ఆవుల వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ మాగులూరి సామేలు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బోళ్ల పోలిరెడ్డి తదితరులు పార్టీలో చేరారు.





# సువర్ణాక్షరాలతో లిఖించేలా బొప్పూడి ప్రజాగళం

- సభను విజయవంతం చేయాలని కూటమి నేతల పిలుపు
- నేడు ఎన్నికల షెడ్యూల్ విడుదలతో జగన్ అరాచక పాలనకు ముగింపన్న నేతలు
- సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించిన అచ్చెన్నాయుడు, మనోహర్, పాతూరి, నేతలు



చిలకలూరిపేట (చైతన్యరథం): టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో నిర్వహించనున్న చారిత్రాత్మక 'ప్రజాగళం' బహిరంగ సభకు మూడుపార్టీల ముఖ్యనేతల సారథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో పనులను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న ఈ సభను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కదలి రావాలని ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని నిర్ణయించాయన్నారు. ఈనెల 17వ తేదీ జరగనున్న ప్రజాగళం సభకు ప్రధాని మోదీ హాజరవుతున్నారు. బొప్పూడి ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. మూడు పార్టీల ఆధ్వర్యంలో మొదటిసారి ఈ సభ జరుగుతోంది. ఏపీ చరిత్రలో అనేక పార్టీలు పొత్తులు పెట్టుకున్నాయి. రాష్ట్ర భవిష్యత్ కోసమే ఇప్పుడు ఈ మూడు పార్టీలు పొత్తుపెట్టుకున్నాయి. కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలి. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజలకు కావాల్సిన రవాణ, భోజనం, తాగునీరు వంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. జగన్ పాలనలో 5 కోట్ల మంది ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రజల హక్కులను కాలరాశారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది. దీంతో జగన్ అరాచక పాలన పీడ రాష్ట్రానికి విరగడ కాబోతోంది. అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలి. రేపు సాయంత్రం నుంచి ప్రజాస్వామ్యాన్ని పునరుజ్జీవింపచేసుకుని ఎన్నికలకు సన్నద్ధమవుదామని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

### సింగిల్ సింహం కథ తేలబోతోంది: నాగభూషణం

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఎన్డీఏ మూడోసారి అధికారం చేపట్టబోతున్నారు. ఏపీలో కూడా 2014లో ఏ విధంగా మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధి సాధించామో.. మళ్లీ అది పునరావృతం అవుతుంది. దేశ అభివృద్ధి కోసం బీజేపీ పనిచేస్తుందని మోదీ చెప్పారు. అందుకే ఎన్డీఏలోకి వివిధ పార్టీలను ఆహ్వానించారు. సింహం సింగిల్ గా వస్తుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. 17వ తేదీన తర్వాత ఏం జరుగుతుందో మీరే చూస్తారు. ప్రజాగళం సభ వైసీపీకి విషగళంగా మారుతుంది. రాష్ట్రాభివృద్ధి కోసం 17న జరగనున్న సభను ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు.

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు. వైసీపీ ఇన్‌ఛార్జ్ లు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఓటమి ఖాయమనే భయందోళనలో ఆ పార్టీనేతలు ఉన్నారు. గతంలో ఎప్పుడూ ప్రజలు ఎన్నికల కోడ్ కోసం ఎదురుచూడలేదు. ఈ అరాచక ప్రభుత్వంలో నేడు ప్రజాస్వామ్య పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. 175కి 175 సీట్లలో కూటమి విజయం సాధిస్తుంది. చిలకలూరిపేట సభ చరిత్ర సృష్టిస్తుంది. 2014లో నా ఆధ్వర్యంలో సభ నిర్వహించి విజయ దుందుభి మోగించాం. ఇప్పుడు అదే సెంటిమెంట్ రిపీట్ కాబోతోంది. పండుగ వాతావరణంలో జరిగే ప్రజాగళం సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పుల్లారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు టీడీ జనార్దన్, నన్నపనేని రాజకుమారి, కొమ్మారెడ్డి పట్టాభిరాం, జనసేన నాయకులు కళ్యాణం శివశ్రీనివాస్ (కెకె) తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రప్రజలు మార్పు కోరుకుంటున్నారు: మనోహర్

జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. 17న తేదీన చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో నిర్వహించే సభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, బీజేపీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. బొప్పూడి సభలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి. జాతీయస్థాయిలో నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. సభా ఏర్పాట్లకు పోలీసు డిపార్ట్‌మెంట్ కూడా సహకరించాలి. శనివారం ఎన్నికల కోడ్ వస్తుంది. ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభను విజయవంతం చేస్తారని భావిస్తున్నామని మనోహర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రతిష్ఠాత్మకంగా బొప్పూడి సభ

- యువనేత లోకేష్ నేతృత్వంలో భారీగా ఏర్పాట్లు
- నిర్విరామంగా కృషి చేస్తున్న 13 కమిటీలు
- మోదీ, చంద్రబాబు, పవన్‌ల కోసం 3 హెలిప్యాడ్ల ఏర్పాటు

చిలకలూరిపేట (చైతన్యరథం): ఈ నెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి నిర్వహిస్తున్న భారీ ఎన్నికల ప్రచారసభకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పర్యవేక్షణలో నాయకులందరూ ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్డీఏలోకి టీడీపీ చేరిన తరువాత జరుగుతున్న మొదటిసభ కావటం, ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరవుతుండడంతో ఈ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఉమ్మడి సభను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలని మూడు పార్టీల నేతలు కృషి చేస్తున్నారు. సభ నిర్వహణ కోసం మూడు పార్టీల నేతలతో 13 కమిటీలను ఏర్పాటు చేశారు. సభాస్థలి వద్ద ఇటీవలే పూజ కూడా నిర్వహించారు. అనంతరం, యువనేత లోకేష్ నేతృత్వంలో 13 కమిటీల సభ్యులు సభా ఏర్పాట్లలో నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరు కానుండటంతో బ్లూ బుక్ భద్రతా నిబంధనల మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీజీ అధికారుల బృందం సభా ప్రాంగణంలోనే ఉండి నాయకులకు సూచనలిస్తోంది. ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం 3 హెలీప్యాడ్లు సిద్ధం చేస్తున్నారు. బొప్పూడి సభకు 10 లక్షలమందికి పైగా జగనం వస్తారన్న అంచనాతో సభా ప్రాంగణంలో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శనివారం రాత్రికల్లా సభా ప్రాంగణాన్ని తమకు అప్పగించాలని నాయకులకు ఎస్పీజీ అధికారులు సూచించారు. ప్రధాని మోదీ పాల్గొంటున్న సభను మూడు పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. జగన్ పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడమే కూటమి లక్ష్యమని టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఒకే వేదికపై ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేయి చేయి కలిపి కూటమి శక్తిని చాటే ప్రయత్నం చేయనున్నారు.



# ఏపీపీఎస్సీ కార్యాలయ ముట్టడిపై ఉక్కుపాదం

- *టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత నేతలతో పోలీసుల దురుసు ప్రవర్తన*
- *అరెస్ట్ చేసి కృష్ణలంక స్టేషన్‌కు తరలింపు*

విజయవాడ(చైతన్యరథం): గ్రూప్ -1 ఉద్యోగాల అవకతవకల్లో జరిగిన రూ.150 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టాలంటూ టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన ఏపీపీఎస్సీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ ప్రణవ్ గోపాల్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు ఆధ్వర్యంలో నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు.

అందులో భాగంగా ఏపీపీఎస్సీ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ చర్యలు నిరుద్యోగల పాలిట శాపంలా మారాయన్నారు. జగన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పోలీసులు టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, తోపులాట జరిగింది. ప్రణవ్ గోపాల్, శ్రీరామ్ చినబాబు, టీడీపీ శ్రేణులు, విద్యార్థి నాయకులతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. వారిని చెదరగొట్టే క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.





మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె బైరెడ్డి శబరి శుక్రవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డితో పాటు నంద్యాల జిల్లా టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# నేతలకు చంద్రబాబు బుజ్జగింపు

**- రాజకీయ భవిష్యత్‌పై హామీ**

**- అధినేతను కలిసిన కళావెంకట్రావు, కొమ్మాలపాటి, బోడే, కొండబాబు, వంతల**



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రకటించిన రెండు జాబితాల్లో చోటు దక్కని ఆశావహులు శుక్రవారం చంద్ర బాబు నివాసానికి క్యూ కట్టారు. నేతలను పిలిచి మాట్లాడుతున్న చంద్రబాబు.. వారి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చి బుజ్జ గించారు. ఏ పరిస్థితుల్లో సీటు నిరాకరిం చాల్సి వచ్చిందో నేతలకు చంద్రబాబు వివ రించారు. పొత్తులు, సామాజిక సమీకర ణాల కూర్పులో కొన్నిచోట్ల మార్పులు చేయాల్సి వచ్చిందని నచ్చచెప్పారు. పార్టీ కోసం కృషి చేసిన నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని, వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం రాగానే ప్రాధాన్యత కల్పిస్తామని, గౌరవానికి తగ్గ పదవులు కల్పిస్తామన్నారు. చంద్రబాబు స్వయంగా పిలిచి మాట్లాడటంతో నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నిలిపిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి సీటు పోయినా ఫర్వాలేదన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్‌ను ప్రకటించారు. ఈ నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే కొమ్మా లపాటి శ్రీధర్‌ను వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు తీసుకొచ్చారు. శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు చంద్రబాబు హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. పెదకూరపాడులో తెలుగుదేశం విజయానికి కలిసి పనిచేయాలని సూచించారు.

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఇన్‌ఛార్జిగా ఉన్న కళా వెంకట్రావు పేరు రెండో జాబితాలో కూడా లేకపోవడంతో ఆయన వర్గీయుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఆయన కూడా అధినేతను కలిశారు. భేటీ అనంతరం కళావెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబుతో చర్చలు సంతృప్తినిచ్చాయన్నారు. రెండు జాబితాల్లోనూ చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న కృష్ణాజిల్లా పెనమలూరు ఇన్‌ఛార్జి బోడె ప్రసాద్‌ను కూడా చంద్రబాబు బుజ్జగించారు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే కొండబాబు... చంద్రబాబు నివాసానికి వచ్చారు. కాకినాడ అర్బన్ టికెట్ ఇంకా ప్రకటించలేదు. ఈ స్థానం పొత్తుతో ముడిపడి ఉందని ప్రచారం జరుగుతోంది. రంపచోడవరం టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి కూడా చంద్రబాబు నివాసానికి వచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు సీటు ఆశించిన మాజీ మంత్రి కేఎస్ జవహర్‌ను కూడా చంద్రబాబు తన నివాసానికి పిలిపించుకొని మాట్లాడారు.

## వైఎస్ వివేకాపై నేను గెలిచినప్పటికీ.. ఆయన నాతో బాగా మాట్లాడేవారు

*వివేకా కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని బీటెక్ రవి డిమాండ్*



కడప: వైఎస్ వివేకాను హత్య చేయడమేకాక... హత్య వెనుక తమ హస్తం ఉందని తొలుత అన్యాయంగా నింద వేశారని టీడీపీ పులివెందుల అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. వివేకా 5వ వర్ధంతి సందర్భంగా కడపలో శుక్రవారం సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభకు వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, ఆదినారాయణ రెడ్డిలతో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సభలో బీటెక్ రవి ప్రసంగిస్తూ సంస్మరణ సభను పులివెందులలోనే నిర్వహించాలని వివేకా కుటుంబ సభ్యులు భావించారని... అయితే, సభకు ఒక ఫంక్షన్ హాల్ కూడా ఇవ్వకుండా వైసీపీ నేతలు అడ్డుకున్నారని బీటెక్ రవి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, సభను కడపలో నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివేకా కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వివేకాను ఎవరు చంపారో అందరికీ తెలుసని చెప్పారు. వివేకాపై ఎమ్మెల్సీగా తాను పోటీ చేసి గెలిచినప్పటికీ ఆయన తనతో ఎంతో బాగా మాట్లాడేవారని తెలిపారు. వివేకాను హత్య చేయడంపై పులివెందుల వాసిగా తాను సిగ్గుపడుతున్నానని చెప్పారు.



# జగన్‌రెడ్డికి ముస్లింలు ఓటేస్తే...

ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - ఎప్పటికి సొంత కాళ్లపై నిలబడలేము.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - వక్ఫ్ భూముల కబ్జాలకు గురి అవుతాయి.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - రంజాన్ తోఫా ఎప్పటికీ రాదు.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - కర్నూలులో జరిగినట్లు మదరసాలపై దాడులు జరుగుతాయి.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - ఒక్కరికీ బ్యాంక్ లోన్ రాదు.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - హజ్ హౌస్‌లు, షాదీఖానాల కలలుగానే మిగిలిపోతాయి.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - ఆడబిడ్డలకు రక్షణ ఉండదు
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - పీజీ విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేరు
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - పేద విద్యార్థులు విదేశాల్లో చదవలేరు.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - పేద ఆడపిల్ల పెళ్లికి డబ్బులు రావు.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - మసీదులకు వైసీపీ రంగులు పడతాయి
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - ప్రశాంతంగా ఐదు పూట్ల నమాజ్ కూడా చేసుకోలేం.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - మన ఆచారాలపై దుష్ప్రచారాలు ఆపలేము.
ముస్లింలు జగన్‌కు ఓటేస్తే - నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం, పలమనేరులో మిస్బా ఆత్మహత్యలకు దారితీసిన వేధింపులు పెరిగిపోతాయి.



వైసీపీ నాయకుల వేధింపులతో కర్నూలులో అబ్దుల్ సలాం కుటుంబం సామూహిక ఆత్మహత్య



వైసీపీ నాయకుల చేసిన అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన 10వ తరగతి విద్యార్థిని మిస్బా

చైతన్యరథం

## ప్రధాని పర్యటన వివరాలు



ఢిల్లీ: ఈనెల 17న బొప్పూడి వద్ద జరిగే టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి సభకు హాజరయ్యేందుకు ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారు. ఆయన పర్యటన వివరాలను ప్రధాని కార్యాలయం విడుదల చేసింది. 17వ తేదీ సాయంత్రం 4.10 గంటలకు మోదీ గన్నవరం విమానాశ్రయం చేరుకుం టారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బొప్పూడి సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన హెలీపాడ్ వద్దకు చేరుకుంటారు. హెలీపాడ్ నుంచి రోడ్డు మార్గంలో సభా వేదిక వద్దకువస్తారు.సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు సభలో పాల్గొంటారు. సాయంత్రం 6.10 గంటలకు తిరిగి హెలీ పాడ్‌కు చేరుకోని, 6.55 గంటలకు తిరిగి గన్నవరం చేరుకుంటారు. అక్కడి నుండి విమానంలో రాత్రి 7 గంటలకు హైదరా బాద్ బయలుదేరతారు.

### అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న దస్తగిరి పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో విచారణ

*- ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు*

హైదరాబాద్: వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తెలంగాణ హైకోర్టులో వేసిన పిటిషన్‌పై శుక్రవారం కోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. సీబీఐతో పాటు ఎంపీ అవినాశ్ రెడ్డికి, వివేకా కుమార్తె సునీతారెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ దస్తగిరి తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. సాక్షులను ప్రభావితం చేయరాదు, సాక్ష్యాలను తారుమారు చేయరాదు అన్న బెయిల్ నిబంధనలను అవినాశ్ రెడ్డి అతిక్రమించారని దస్తగిరి ఆరోపించాడు. అప్రూవర్ గా తాను ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకుంటే రూ.20 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చారని, లేకపోతే తన కుటుంబం తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారని దస్తగిరి పిటిషన్‌లో పేర్కొన్నాడు.

### విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు విస్తృతాధికారాలు ఇవ్వడంపై హైకోర్టులో విచారణ

*- కేవలం ప్రతిపాదన మాత్రమేనన్న ప్రభుత్వ న్యాయవాది*




అమరావతి: విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి విస్తృత అధికారాలు ఇవ్వడంపై హైకోర్ట్‌లో శుక్రవారం విచారణ జరిగింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేసిన పిటిషన్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. విజిలెన్స్ ఐజీ రఘురామిరెడ్డి పంపిన ప్రతిపాదనలపై స్టే ఇవ్వాలని లోకేష్ కోరారు. టీడీపీ నేతలను ఇబ్బందులు పెట్టేందుకే ఈ ప్రతిపాదన అని పేర్కొన్నారు. కాగా విజిలెన్స్ ఐజీ పంపినవి ప్రతిపాదనలు మాత్రమేనని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఆ ప్రతిపాదనను న్యాయ విభాగానికి పంపగా ఇది విధానపరమైన నిర్ణయం అని... ప్రభుత్వమే తీసుకోవాలని చెప్పిందని తెలిపారు. కేవలం ప్రతిపాదన మాత్రమే ఉందని లాయర్ చెప్పారు. ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ న్యాయవాది చెప్పిన అంశాన్ని రికార్డ్ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి (19వ తేదీ) వాయిదా వేసింది.

# మరీ ఇంత దిగజారుడా..

## టీడీపీపై వైసీపీ చీప్ ట్రిక్స్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీలపై అధికార వైసీపీ ఆగడాలు రోజు రోజుకు శృతి మించుతున్నాయి. ఫేక్ నోట్‌తో టీడీపీలో చిచ్చు రేపేందుకు వైసీపీ పేటీఎం బ్యాచ్ యత్నించింది.అందుకు పిఠాపురం వివాదాన్ని ఎంచుకుంది వైసీపీ మూక.

పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించడంపై స్థానిక టీడీపీ నేతలు ధిక్కార స్వరం వినిపించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మకు టికెట్ వస్తుందని అంతా భావించారు. అయితే పిఠాపురం నుంచి పవన్ పోటీప్రకటనతో వర్మ అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తీవ్ర స్థాయిలో ఆందోళనలకు కూడా తెరపారు. విషయం తెలిసిన అధినేత చంద్రబాబు.. వర్మను బుజ్జగించే ప్రయత్నం చేశారు. వచ్చేది కూటమి ప్రభుత్వమే అని... సముచిత స్థానం కల్పిస్తానంటూ వర్మకు అధినేత హామీ కూడా ఇచ్చారు.

ఇప్పుడు ఈ వ్యవహారాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు యత్నించింది వైసీపీ. వర్మను పార్టీ నుంచి సస్పెండ్ చేశారంటూ ఓ ఫేక్ నోట్‌ను వైసీపీ పేటీఎం బ్యాచ్ విడుదల చేసింది. అంతేకాదు..ఆ నోట్‌ను సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా కూడా చేసింది. పిఠాపురం టీడీపీ ఇంఛార్జి వర్మను టీడీపీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెనాయుడు పేరుతో ఫేక్ నోట్ పెట్టిన వైసీపీ నేతలు.. సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా చేసేందుకు ప్రయత్నించారు. ఈ నోట్ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ అవడంతో టీడీపీ వెంటనే స్పందించింది. "ఇది ఫేక్ నోట్" అని టీడీపీ సెంట్రల్ ఆఫీస్ నుంచి నోట్‌ను విడుదల చేసింది. కాగా.. టీడీపీని దెబ్బకొట్టేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరుపట్ల తెలుగుదేశం శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



తెలుగుదేశం
పార్టీ జాతీయ కార్యాలయం

తేదీ: 15-03-2024

పిఠాపురం టీడీపీ ఇన్ ఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ సస్పెన్షన్

FAKE

కె.అచ్చెన్నాయుడు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

# అచ్చెన్నాయుడి సంతకం ఫోర్జరీచేసి వైసీపీ సోషల్ మీడియా ఫేక్ ప్రచారం

***దీని వెనుక సజ్జల భార్గవ్‌రెడ్డి హస్తం ◆ చర్యలు తీసుకోవాలంటూ సీఐడీకి వర్ల రామయ్య ఫిర్యాదు***

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడి సంతకాన్ని ఫోర్జరీ చేసి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన విషయమై సీఐడీ అడిషనల్ డైరెక్టర్ జనరల్‌కు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, సమాజంలో వర్గవైషమ్యాలు రెచ్చగొట్టేందుకు అధికార వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు నేరపూరిత కుట్రతో ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడుతున్నారని వర్ల తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిఠాపురం టీడీపీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లుగా



అచ్చెన్నాయుడి సంతకం ఫోర్జరీ చేసి ఒక తప్పుడు లేఖను సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు. వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు ఇలాంటి తప్పుడు విధానాలకు పాల్పడుతున్నారు. టీడీపీ ప్రతిష్ట దెబ్బతీసేలా ఇలాంటి తప్పుడు ప్రచారం ఇంతకు ముందు కూడా చాలాసార్లు జరిగింది. వీటిపై పలుమార్లు స్థానిక పోలీసులకు, సీఐడీకి ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం ఈ సారైనా తగు చర్యలు తీసుకుని, వైసీపీ ఫేక్ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని వర్ల తన ఫిర్యాదులో కోరారు.

# ఢిల్లీ మద్యం కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

హైదరాబాద్: ఢిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం నుంచి ఐటీ, ఈడీ సుదీర్ఘ సోదాల అనంతరం కవితను అరెస్టు చేస్తున్నట్లు ఈడీ అధికారులు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ - పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశామని నోటీసులో పేర్కొన్నారు.

అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు.ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయ పరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగావ్యవహరించాలని కోరిన కేటీఆర్,హరీష్ రావు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు అన్నారు.

కవిత అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఆమె ఇంటి వద్దకు భారీగా పోలీసు బలగాలను



మోహరించారు. అరెస్టుపై ఈడీ జేడీ భానుప్రియ మీనాతో కేటీఆర్ కు వాగ్వాదం జరిగింది. దీంతో కేటీఆర్‌కు ఈడీ జేడీ మీనా అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ కవితను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి విమానంలో ఢిల్లీకి తరలించారు.

ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన 10మంది ఈడీ అధికారులు ఢిల్లీ లిక్కర్‌కేసులో.. కవిత ఇంట్లో సుమారు 4గంటలపాటు సోదాలు నిర్వహించారు. పలుకీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను అరెస్ట్ చేశారు. వాస్తవానికి కవితను ఏక్షణమైనా అరెస్ట్ చేస్తారని మధ్యాహ్నం నుంచే వార్తలు వచ్చాయి. కవిత ఇంట్లో అధికారుల సోదాలు.. ఇంటి బయట పోలీసులు భారీగా మోహరించడంతో కీలక పరిణామమే జరుగుతుందని అందరూ ఊహించారు. దీనికి తోడు కవిత, ఆమె భర్త అనిల్.. సహాయకుల ఫోన్లుకలిపి మొత్తం 16ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకోవడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది.

అయితే.. తనపై ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువరించాలంటూ సుప్రీం కోర్టులో కవిత వేసిన పిటిషన్ ఈనెల 19న విచారణ ఉండటంతో.. అంతవరకూ ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోవని బీఆర్‌ఎస్ వర్గాలు ధీమాతోనే ఉన్నాయి. అయితే ఉన్నట్టుండి ఢిల్లీ నుంచి ఏకకాలంలో ఈడీ, ఐటీ అధికారులు వచ్చి తనిఖీ లు చేయడంతో ఒక్కసారిగా బీఆర్‌ఎస్ ఉలిక్కి పడింది. ఇప్పుడు కాదు గతంలో ఢిల్లీ వేదికగా ఈడీ విచారణ జరిగినప్పుడే అరెస్ట్ చేయాల్సింది,.. ఆలస్యమైందంటూ కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

ఢిల్లీ మద్యం పాలసీలో కుంభకోణం జరిగినట్లు ఈడీ కేసు నమోదు చేసింది. ఢిల్లీలో అధికార ఆప్ నేతలకు సౌత్ గ్రూప్ రూ.వంద కోట్లు ఇచ్చినట్లు ఈడీ అభియోగం మోపింది. సౌత్ గ్రూప్‌లో కవిత ఉన్నారని పలు సందర్భాల్లో ఈడీ ప్రస్తావించింది. హోల్‌సేల్ డీలర్ ఇండో స్పిరిట్‌లో కవిత భాగస్వామి అని, ఆదాయంలో 6శాతాన్ని ఆప్ నేతలకు ముడుపులిచ్చేలా కుట్రపన్నారని ఈడీ చెబుతోంది.

## టూకీగా..

### నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముడిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు చివరి వరకు నష్టాల్లోనే కొనసాగాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు కీలక వడ్డీ రేట్లు తగ్గింపుపై నీలిమేఘాలు కమ్ముకునేలా చేశాయి. ఈ క్రమంలో ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. మన మార్కెట్లు కూడా అదే బాటలో నడిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 453 పాయింట్లు నష్టపోయి 72,643కి పడి పోయింది. నిఫ్టీ 123 పాయింట్లు కోల్పోయి 22,023 వద్ద స్థిరపడింది.

### రోజాకు టికెట్ ఇవ్వొద్దని ఐదు మండలాల నేతల డిమాండ్

నగరి: ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంతో సొంత పార్టీ నుంచే మంత్రి రోజాకు వ్యతిరేకత ఎదురవుతోంది. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలోని ఐదు మండలాల నేతలు రోజాకు వ్యతిరేకంగా శుక్రవారం నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో రోజాకు టికెట్ ఇవ్వొద్దని సీఎం జగన్ ను వారు కోరారు. జగనన్న ముద్దు - రోజా వద్దు అని ప్లకార్డులు ప్రదర్శించారు. తాము మద్దతు ఇవ్వటం వల్లనే నగరి నుంచి రోజా రెండు సార్లు గెలిచారని ఆమె వ్యతిరేక వర్గీయు లు అన్నారు. ఒక వేళ రోజాకు టికెట్ ఇస్తే ఆమె కచ్చితంగా ఓడిపోతారని... తాము కూడా ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు. కార్యకర్తలతో రోజా చాలా చులకనగా మాట్లాడతారని విమర్శించారు. నగరి నియోజవర్గాన్ని రోజా, ఆయన సోదరులు దోచేశారని ఆరోపించారు. తమ అనుచరులపై పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి, వారిని ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. రోజా వల్ల పార్టీకి ఎంతో నష్టం జరుగుతోందన్నారు.

### వైసీపీకి మాజీ ఎమ్మెల్యే వంటేరు రాజీనామా

కావలి: నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. వైసీపీలో పదేళ్ల పాటు తనను కార్యకర్త కంటే హీనంగా చూశారని వంటేరు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో వైసీపీ విజయం కోసం శక్తివంచన లేకుండా పాటుపడ్డానని చెప్పారు. అయితే జిల్లాలో గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు పార్టీకి దూరం కావడంతో తన శ్రమకు ఫలితం లేకుండా పోయిందని, పార్టీ కూడా తనను పట్టించుకోవడం మానేసిందని వంటేరు వేణుగోపాల్ రెడ్డి వాపోయారు. ఆత్మాభిమానం దెబ్బతినే పరిస్థితుల్లో పార్టీలో ఉండలేకపోతున్నానని స్పష్టం చేశారు. అందుకే, ఇవాళ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, వైసీపీ రాజకీయ సలహా కమిటీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నానని వివరించారు. తనకు అన్ని ప్రధాన పార్టీల నుంచి ఆహ్వానాలు వస్తున్నాయని అన్నారు. ఏ పార్టీలో చేరేదీ త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు.

### సమస్యలపై నిలదీసిన స్థానికులపై అవంతి చిందులు

విశాఖ: సమస్యలు చెప్పుకున్న స్థానికులపై భీమిలీ వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు చిందులు వేశారు. శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించలేదని స్థానిక యువకులు అవంతిని నిలదీశారు. దీంలో అవంతి కోపగించుకుని మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దు.. ఎగస్ట్రాలు మాట్లాడొద్దంటూ హెచ్చరించారు. ఎగస్ట్రాలు కాదు.. మా ప్రాంతంలో కాలువ నిర్మిస్తామన్న హామీ ఏమైందని యువకులు నిలదీశారు. యువకులు సహా స్థానికులు గట్టిగా ప్రశ్నించడంతో అవంతి అవాక్కయి, వెనుదిరిగారు. ప్రశ్నించిన స్థానికులపై అవంతి శ్రీనివాసరావు బెదిరింపులకు దిగటంతో తీవ్ర విమర్శలు వచ్చాయి.

# చరిత్రలో నిలిచేలా బొప్పూడి సభ

- లక్షల సంఖ్యలో జనసమీకరణకు ప్రణాళికలు
- నియోజకవర్గాల వారీగా బాధ్యుల నియామకం
- ఆహ్వాన కమిటీ సభ్యుల సమావేశంలో నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): బొప్పూడి ప్రజాగళం సభను లక్షలాది మంది జనంతో చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేసేందుకు మూడు పార్టీల నేతలు తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడిగా ప్రజాగళం పేరిట భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సభకు లక్షలాది మంది జనాన్ని సమీకరించేందుకు మూడు పార్టీల నాయకులు కృషి చేస్తున్నారు.

ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం జాతీయ కార్యాలయంలో బొప్పూడి సభ ఆహ్వాన కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ప్రజాగళం భారీ భహిరంగ సభకు మూడు పార్టీల నుంచి భారీ ఎత్తున శ్రేణులు, అభిమానులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. శాసనసభ నియోజకవర్గాలు వారీగా ఈ సభ విజయవంతం కోసం విస్తృత ప్రచారం చేసి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే విధంగా అందరూ కలిసి కృషి చెయ్యాలన్నారు. ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి భారీగా జనసమీకరణ చెయ్యాలని నిర్ణయించారు. అందుకోసం నియోజకవర్గాలు వారీగా ఆ పార్టీ నాయకులని బాధ్యులుగా చేసి అవసరమైన ప్రచార సామగ్రి, వాహనాలు సమకూర్చుకునేందుకు, సమాయత్తం చేసేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాల్గొనే ఈ ప్రజాగళం బహిరంగ సభకు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి దుష్ట, దురంహంకార పాలనను అంత మొందించాలని ఆహ్వాన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# జగన్ అరాచక పాలనకు అంతిమఘడియలు

- మద్యపాన నిషేధంపై మాట తప్పిన జగన్‌కి ఓటు అడిగే అర్హత లేదు
- ఏనాడు ప్రజా సమస్యలు పట్టించుకోని కాండ్రు, మురుగుడు కుటుంబాలు
- మంగళగిరిలో టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఇంటింటి ప్రచారం



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో సైకో సీఎం వైఎస్ జగన్ అరాచక పాలనకు అంతిమఘడియలు వచ్చేశాయని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణం 22వ శ్రీ లక్ష్మీ నరసింహ కాలనీలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టోతో రూపొందించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తప్పక నారా లోకేష్ వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే మద్య నిషేధం విధిస్తామని చెప్పిన జగన్ ఇచ్చినహామీని అమలు చేయకపోగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం వల్ల అనేక మంది చనిపోగా వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పిన జగన్‌కి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఎమ్మెల్యే ఆర్కే నియోజకవర్గంలో ఇళ్ల పట్టాలు, డ్రైనేజీ సమస్యలు, నీటి కుళాయిలు, రోడ్ల సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు అనేక హామీ ఇచ్చి ఏమీ చేయలేదని విమర్శించారు. కాండ్రు కమల,మురుగుడు హనుమంతరావు కుటుంబాలు ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. నియోజకవర్గంలో అధికంగా ఉన్న చేనేతలకు నేతన్న నేస్తం రాకపోతే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నారా లోకేష్ గెలిస్తే నియోజకవర్గంలో కల్తీ మద్యం, గంజాయి, మహిళలపై అఘాయిత్యాలు వంటివి ఉండవన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పేదలకు 20ఇళ్లు నిర్మించి ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాండ్రు శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల,నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కారంపూడి అంకమ్మరావు,22వ వార్డు అధ్యక్షులు కాసిన కొండలరావు, వార్డు ప్రధాన కార్యదర్శి బలభద్ర రమేష్, జనసేన 22వ వార్డు అధ్యక్షులు నాగులపల్లి కామేష్, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు తిరువీధుల బాపనయ్య, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, పట్టణ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబిరాణి, వార్డు తెలుగు మహిళ అధ్యక్షురాలు నాగులపల్లి శివపార్వతి, టీడీపీ నాయకులు హనుమోలు శ్రీమన్నారాయణ,వార్డు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మీరు వేసే ప్రతి ఓటు నియోజకవర్గం అభివృద్ధికే

- మీరు వేయించే ప్రతి ఓటు నిరుద్యోగుల ఉపాధికి. ...
- మీరు వేసే అందరి ఓటు నియోజకవర్గం తాగు, సాగు నీటికోసం. ..
- రాష్ట్ర టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్... బోడపాటి తేజస్విని



కళ్యాణదుర్గం (చైతన్యరథం): కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వేసే ప్రతి ఓటు నియోజకవర్గం అభివృద్ధికి వేయాలని టీడీపీ ప్రొఫెషనల్ రాష్ట్ర వింగ్ కన్వీనర్ బోడపాటి తేజస్విణి ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న టీడీపీ మహిళా కార్యకర్తలతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ బోడపాటి తేజస్విని జిల్లా నాయకురాలు సంగా తేజస్వణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమిలినేని సురేంద్ర బాబు మాటలు చెప్పే నాయకుడు కాదని... చేతుల్లో పనిచేసే నాయకుడని అన్నారు. మహిళలు అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో చంద్ర బాబు సీఎం కావాలి... కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అమిలినేని సురేంద్రబాబు ఎమ్మెల్యే కావాలని అన్నారు. మీరు వేయించే ప్రతి ఓటు నిరుద్యోగుల భవిష్యత్ బాగుండాలని వేయాలన్నారు. మీరు వేయించే ప్రతి ఓటు తాగు, సాగు నీటి కోసం వేయాలని మహిళా ఓటర్లను అభ్యర్థించారు. కావున మహిళా కార్యకర్తలు గ్రామాల్లో చెప్పండి... తాగు, సాగు నీటితో రైతులు బాగుపడుతారని అలాగే తాగు,సాగునీరు ఉంటే పరిశ్రమలు వస్తాయని వాటి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని అందరికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రస్తుతం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిపి, జడ్పీటీసీ, మజీ కౌన్సిలర్‌లు,మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి, మహిళలు ఉన్నారు.

## జగన్ పాలనకు అంతిమఘడియలు

### ఎన్నికల ప్రచారం పాల్గొన్న నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి



పీలేరు (చైతన్యరథం): రాష్ట్రంలో సైకో సీఎం వైఎస్ జగన అరాచక పాలనకు అంతిమఘడియలు వచ్చేశాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు అభ్యర్థి అయిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వాల్మీకిపురం మండలంలోని చింతపర్తిలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక గుంటిగంగమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుంచి వందలాది మంది టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని ఇంటింటా ఇరుపార్టీల ఉమ్మడి మేనిఫెస్టోతో రూపొందించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అనంతరం గ్రామంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ మహిత శేషాద్రిరెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన కంభం నిరంజన రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇనఛార్జి బెజవాడ దినేశ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, పీలేరు తెలుగు యువత ఉపాధ్యక్షుడు లంకిపల్లె మధు, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బాషా, టీడీపీ, జనసేన నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### బహిరంగ 'రహస్యం'!?

సార్వత్రిక ఎన్నికలకు ముందే -ఎన్నికల బాండ్ల 'గోప్యత' గోడను బద్దలుకొట్టాలన్న దేశ సర్వోన్నత న్యాయస్థానం సదాశయం నెరవేరుతుందా? ఏ రాజకీయ పార్టీకి ఏ వ్యక్తి లేదా సంస్థనుంచి ఎంతమేర భారీ విరాళం అందిందన్న స్పష్టమైన సమాచారాన్ని వ్యవహారకర్త ఎస్బీఐ క్రోడీ చేయగలుగుతుందా? 'రహస్యత- పారదర్శకత' మధ్య నలుగుతున్న ఎన్నికల బాండ్ల తుంతు ఎప్పటికి తేలేను? యావత్ భారతాన్ని -కుదిపేస్తున్న, ఆసక్తి రేకెత్తిస్తోన్న ప్రశ్నలివి.

'ఎన్నికల బాండ్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజకీయ పార్టీలు అందుకుంటున్న రహస్య భారీ విరాళాల విధానం.. ప్రజల ప్రాథమిక హక్కులను అతిక్రమించేదే'. ఇదీ ఎన్నికల బాండ్లపై కొద్దిరోజుల క్రితం భారత సర్వోన్నత న్యాయస్థానం వేసిన కీలక ప్రకటనలోని సంక్షిప్త సారాంశం. పథకం రద్దుకు ఆదేశిస్తూనే.. ఇందులోని 'గోప్యత' నీతిబాహ్యమైనదీ, లోపభూయిష్టమైనదీ అని తేల్చిచెప్పింది. అంటే -ప్రజాస్వామ్య ప్రాథమిక కర్తవ్యం పారదర్శకతేనని విస్పష్టంగా చెప్పినట్టే. కాకపోతే -గోప్యతను బట్టబయలు చేయాల్సిన కార్యాచరణపై సాగుతోన్న దాగుడు మూతలే పై ప్రశ్నలకు తావిస్తున్నాయి. ధర్మాసనం తన తీర్పు వెలువరించే సమయంలోనే.. 'కొనుగోలుదారు-బాండు విలువతో కూడిన సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి నిర్దీత గడువులోగా దఖలుపర్చా'లని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలలోపే బాండ్ల గోప్యతను ఛేదించాలన్నది 'సుప్రీం' సంకల్పం. అయితే -కార్యాచరణకు ఉపక్రమించాల్సిన వ్యవస్థలూ అదే సంకల్పంతో ఉన్నాయా? అన్నదే సందేహాస్పదం. రాజకీయ పార్టీలకు గుప్తనిధులను సమకూర్చిపెడుతున్న ఏకైక వ్యవహారకర్త -స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా. కోర్టు సంకల్పాన్ని నెరవేర్చదగ్గ రీతిన ఎస్బీఐ అనుసరణ లేకపోవడమే -అనుమాన బీజాలు మొలకెత్తుతున్నాయి. ధర్మాసనం ఆశిస్తున్న 'గోప్యత' గోడ బద్దలుకొట్టడానికి ఎస్బీఐ తాత్సారం చేస్తుండటం నిజం. ఎందుకు? అన్నది ప్రశ్నార్థక రహస్యం.

గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, కొన్నవారి సమస్త సమాచారాన్ని మార్చి 6లోగా ఎన్నికల సంఘానికి అందించమని బ్యాంకును ఆదిలోనే ఆదేశించింది న్యాయస్థానం. బ్యాంకునుంచి అందిన వివరాలను మార్చి 13లోగా ప్రజలముందు పెట్టమని అదే తీర్పులో ఈసీనీ కోరింది. ఇక్కడే ఎస్బీఐ తచ్చాట మొదలైంది. గడువుకు కేవలం రెండురోజుల ముందు -కొత్త విన్నపంతో కోర్టు గడపతొక్కింది ఎస్బీఐ. ఎన్నికల బాండ్లకు సంబంధించి సమస్త సమాచారాన్ని క్రోడీచేసే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది కనుక -జూన్ 30వరకూ గడువు కోరింది. అంటే -ఒకపక్క కోర్టు ఆదేశాలను అనుసరిస్తూనే.. రెండోపక్క రహస్య సమాచారాన్ని రహస్యంగానే ఉంచాలన్న దురుద్దేశాన్ని బయటపెట్టుకుంది. అంటే, కోర్టు ఆశిస్తున్నట్టుగా.. సార్వత్రికానికి ముందే సమాచారాన్ని బహిర్గతం చేయలేమని చెప్పడమే. సర్వోన్నత న్యాయస్థానం సదాశయాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నించడమే. రోజూ లక్షలాది లావాదేవీలు నిర్వహించే భారతదేశపు అతిపెద్ద బ్యాంకుకు 22వేల ఎన్నికల బాండ్ల వివరాలను ఇవ్వడానికి నాలుగున్నర నెలలు అవసరమా? అదీ డిజిటల్ యుగంలో. బ్యాంకు వైఖరిపై -కోర్టు ధర్మాగ్రహానికి ఇదే కారణమైంది. పైగా 'కర్ర విరక్కుండా.. పాము చావకుండా' అన్న చందాన్ని ఎస్బీఐ అనుసరించడం విస్మయకరమే. 'గోప్యత'ను గోప్యంగా ఉంచుతూనే -వివరాలులేని డేటాను ఈసీకి బదలాయించి చేతులు దులుపుకుంది. 'వివిధ సంస్థలు, వ్యక్తులు కొనుగోలు చేసిన బాండ్ల విలువ 11,671 కోట్లు. ఏయే కంపెనీలు ఎన్నెన్ని బాండ్లు కొనుగోలు చేశాయంటే..' అంటూ 337 పేజీల 'గోప్యత'ను తేల్చలేని గుడ్డి డేటా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ప్రత్యక్షమైంది ఇందుకే. పైగా -ఏ సంస్థ ఏ రాజకీయ పార్టీకి ఎంత విరాళమిచ్చిందన్న వివరాలు తేలడానికి 3 నెలల సమయం కావాలంటూ పాతపాటే పాడింది. విస్తుపోయిన ఈసీ -మరోసారి ధర్మాసనాన్ని ఆశ్రయించింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారించి -ఎస్బీఐ ఉద్దేశపూర్వక వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది అందుకే. తమ ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదన్నది ధర్మాసనం ప్రశ్న. ఆగ్రహానికి గురైన కోర్టు -బ్యాంకుకు నోటీసులు జారీ చేస్తూ.. సంజాయిషీని కోరడం సాధారణ పరిణామంగా చూడలేం. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారానికి ఈసీకి అందజేయాలనీ ధర్మాసనం కఠిన స్వరంతోనే ఆదేశించింది.

బాండ్ల సంఖ్యవంటి వివరాలు డిజిటల్ రూపంలో; కొనుగోలుదారు పేరు, కెవైసీ ఇత్యాది కీలకమైన వివరాలు కాగితాలపై నమోదై ఉన్నందున పని చక్కబెట్టడం సులభం కాదని వాదిస్తోన్న ఎస్బీఐ.. కోర్టు సదాశయాన్ని నెరవేరుస్తుందా? ఎన్నికలకు ముందు బాండ్ల 'గోప్యత'ను బహిర్గతపర్చడం ఇష్టంలేని రాజకీయపక్షాల ప్రభావానికి తలొగ్గుతుందా? కేసును తిరిగి సోమవారం విచారిస్తానన్న సర్వోన్నత న్యాయస్థానం ముందుకు ఎస్బీఐ ఎలాంటి సమాచారాన్ని, సమాధానాన్ని తెస్తుంది? యావత్ భారత్‌కు ఆసక్తి రేకెత్తించే అంశమే!

## మాటకు మాట



**ఎన్నికల తరువాత తెలుగుదేశం బీజేపీలో విలీనం కాబోతోంది: విజయసాయిరెడ్డి**



కామన్‌మేన్: మీ వైసీపీవోళ్లేంటి బాసూ.. అంతా ఒకటే ఫార్మాట్ ఫాలో అవుతున్నారు. ఎన్నికల తరువాత బతకడానికి అంతా చిలక జోస్యాలే ప్రాక్టీస్ చేస్తున్నారు. డిమాండ్ -సప్లయి థియరీ మర్చిపోతే బతుకు బస్టాండైపోద్ది.. ఆలోచించు..

**వి.సా.రె: మూడు పార్టీలు కలిసిన తర్వాత వైఎస్సార్సీపీ గ్రాఫ్ మరింత పెరిగింది.**

కా.మే: కరెక్టే. ఫెయిల్యూర్ గ్రాఫ్ పెరిగింది.

**వి.సా.రె: వైఎస్సార్సీపీని ఎదుర్కోలేక చంద్రబాబు మూడు పార్టీలతో కలిసి వస్తున్నాడు.**

కా.మే: మాట తప్పు. మూడు పార్టీలతో కలిసి కాదు.. ఇద్దరు మిత్రులను కలుపుకుని. దొరక్కుండా పారిపోతున్నోడిని పట్టుకోవాలంటే ఆ మాత్రం వ్యూహం లేకపోతే ఎలా..?

**వి.సా.రె: ప్రజలందరికీ నచ్చేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉండబోతోంది.**

కా.మే: మళ్లీ.. మత గ్రంథమేనన్న మాట. కానీ..

**వి.సా.రె: 175కి 175 స్థానాల్లో కచ్చితంగా గెలిచి తీరుతాం.**

కా.మే: కచ్చితంగా ఓడి తీరుతారన్న మాట..

# జగన్‌జాయి పాలన!!



**ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తూ అన్నపూర్ణగా పేరొందింది ఆంధ్రప్రదేశ్. నేడు జగన్‌రెడ్డి పాలనలో దేశం మొత్తానికి గంజాయి సరఫరా చేస్తూ గంజాయాంధ్రగా రూపాంతరం చెందింది. వైసీపీ పాలనలో పాఠశాలలు, కాలేజీలు, బడ్డీ కొట్లలో సైతం గంజాయి, డ్రగ్స్ అమ్ముతున్నారంటే అతిశయోక్తి కాదు. కర్నూలు మెడికల్ కాలేజీలో విద్యార్థుల దగ్గర గంజాయి పట్టుబడింది. మరోవైపు ఒంగోలు రిమ్స్ కాలేజీలో మెడికల్ విద్యార్థులు పట్టపగలే గంజాయి సేవించి వీధిరౌడీల్లా దాడులు చేసుకున్నారు. రాష్ట్రంలో పరిస్థితి చూసి విద్యార్థులు తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు.**

కేంద్ర సామాజిక న్యాయసాధికారిత మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం బాలల్లో గంజాయి వినియోగం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ 12వ స్థానంలో, 18-75 ఏళ్లలోపు గంజాయి వినియోగంలో 11వ స్థానంలో ఉంది. బాల్లో ఓపీయడ్స్‌కి సంబంధించిన మాదక ద్రవ్యాల వినియోగంలో 10వ స్థానంలో మనమున్నాం. దేశ వ్యాప్తంగా 272 జిల్లాల్లో మాదక ద్రవ్యాల వినియోగం, ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు కేంద్రం గుర్తిస్తే.. ఆ జాబితాలో ఉమ్మడి విశాఖ, తూ.గో, ప.గో, కృష్ణా జిల్లాలు ప్రముఖంగా కనిపిస్తున్నాయి. టీడీపీ హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్, ఎంజీఎన్ఆర్, ఈజీఎస్ వంటి పనుల్లో ఏపీ నెం1 స్థానంలోవుంటే నేడు గంజాయి అక్రమ రవాణాలో నెం.1 స్థానంలో ఉంది. జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు తన అక్రమ సంపాదన కోసం రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియాలను పెంచిపోషిస్తూ జాతిని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగానికి ప్రధాన కారణం నిరుద్యోగం, ఉపాధిలేమిని చెప్పుకోవచ్చు. భవిష్యత్‌పై నిరాశ నిస్పృహలకులోనై మత్తుపదార్థాలకు బానిసలవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు, ఉపాధి లేక మత్తు పదార్థాలకు బానిసలై నాలుగేళ్లలో 1745 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వైసీపీ పాలనలో ఏపీ గంజాయి డెన్‌గా మారిందనడంలో ఎలాంటి సందేహాలూ అక్కర్లేదు. విశాఖ, తూర్పు గోదావరి ఏజెన్సీ ఏరియాల్లో విజయసాయిరెడ్డి, స్థానిక వైసీపీ నేతల ఆధ్వర్యంలో సుమారు 15 వేల ఎకరాల్లో గంజాయి సాగవుతోంది. టీడీపీ హయాంలో ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తే, నేడు గంజాయి డెన్‌గా అభివృద్ధి చేసింది వైసీపీ. మన రాష్ట్రం నుంచే దేశం మొత్తానికి గంజాయి సరఫరా అవుతోందని సరిహద్దు రాష్ట్రాలు ఇక్కడి దందాను ఎండగడుతున్నాయి. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, బెంగళూరు, కేరళ సహా పలు ప్రాంతాల్లో పట్టుబడిన గంజాయి ఏపీ నుండే ఎగుమతి అయినట్లు అక్కడి పోలీసులు గుర్తించారు. ఒక్క గంజాయే కాదు, హెరాయిన్, కొకైన్ వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతోంది. దేశంలో ఏమూలన గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలో కనిపిస్తున్నాయి. కొద్దిరోజుల క్రితయ బెంగుళూరులో కస్టమ్స్ అధికారులు ఓ పార్సిల్‌ను పరిశీలించగా 4.49 కిలోల ఎఫిడ్రిన్ అనే మత్తు పదార్థం దొరికింది. ఇది విజయవాడ భారతీనగర్ లోని కొరియర్ సంస్థ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు గుర్తించారు. ఇలా ప్రతి రోజు ఎక్కడో ఒకచోట ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో పట్టుబడ్డ గంజాయి ఏపీ నుంచే వెళ్తున్నట్టు అక్కడి పోలీసు అధికారులు చెబుతున్నారు. చివరకు ఏపీ నుంచి గంజాయి, మత్తు పదార్థాలు కొరియర్ ద్వారా ఆన్ లైన్ షాపింగుల ద్వారా విదేశాలకు సైతం రవాణా జరుగుతోందంటే జగన్‌రెడ్డి పాలన ఏవిధంగావుందో స్పష్టమవుతోంది. గతంలో గుజరాత్ ముంద్రా పోర్టులో ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ పేరుతో రవాణా చేస్తున్న 72 వేల కోట్ల హెరాయిన్ పట్టుబడింది. టీడీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి అనే పదమే వినిపించకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటే.. నేడు రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం మాఫియాలకు అడ్డాగా మార్చి ప్రజల్ని దోచుకుంటున్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్ మాఫియా ఆగడాలను అరికట్టాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావాలి. అప్పుడే మన యువత భవిష్యత్ బంగారుమయవుతుంది. రాష్ట్రాభివృద్ధి దేశంలోనే నెం.1 స్థానంలో ఉంటుంది. యువత కుల, మత, ప్రాంతీయ రొచ్చులో పడకుండా విజ్ఞత ప్రదర్శించి.. ఓటు ఆయుధంతో రాష్ట్ర పునర్నిర్మాణ సారథిని ఎంపిక చేసుకోవాలి. అప్పుడే రాష్ట్ర భవిష్యత్ బంగారుమయమవుతుంది.



## అయ్యో.. ఆంధ్ర!

డ్రగ్స్ స్మగ్లింగ్‌లో ఆంధ్ర అగ్రగామి అంటూ -రెండేళ్ల క్రితమే కేంద్రం సర్టిఫై చేసింది. రాష్ట్రంలో -ఏకంగా 18 వేల కేజీల మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని తెలిపింది. దేశవ్యాప్తంగా చూసుకుంటే ఆంధ్రలోనే అత్యధికంగా మాదకద్రవ్యాలు (డ్రగ్స్) లభ్యమయ్యాయని కేంద్రం వెల్లడించింది. దేశంలో 2021-22లో పట్టుబడిన మాదకద్రవ్యాలు, అక్రమ ఆయుధాలపై 'స్మగ్లింగ్ ఇన్ ఇండియా' పేరిట కేంద్రం నివేదిక విడుదల చేసింది. ఆంధ్రలో 18,267 కేజీల మాదకద్రవ్యాలు, వెయ్యి కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు నివేదికలో పేర్కొంది. రూ.97 కోట్ల విలువైన 165 టన్నుల ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నట్టూ కేంద్రం ఆ నివేదికలో పొందుపర్చింది. జగన్ సర్కారు ఉదాసీనతతో -గడచిన రెండేళ్లలో గంజాయి మాఫియా మరింత రెచ్చిపోతోంది. చిన్న చిన్న బడ్డీకొట్లలో సైతం ప్రమాదకరమైన డ్రగ్స్, గంజాయి సరఫరా జరుగుతోంది. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేని రాష్ట్ర యువత -మత్తులో జోగుతూ.. మత్తులోనే ప్రాణాలు వదిలేస్తున్నారనడానికి సంఘటనలు కోకొల్లలు.

## హవ్వ.. పోలీసులే..!!

ఈజీ మనీ ఆశతో ఏపీ పోలీసులే గంజాయి దందాకు దిగారంటే -రాష్ట్రంలో జగనాసుర పాలన ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనారోగ్యం సాకుతో డ్యూటీకి సెలవు పెట్టి.. రాష్ట్రంలో సులువుగా దొరుకుతున్న గంజాయి సరఫరా ప్లాన్‌కు తెరలేపారు. కాకపోతే -తెలంగాణ పోలీసుల చేతికి అడ్డంగా దొరికిపోవడంతో నవ్యాంధ్ర పరువు పక్క రాష్ట్రంలో మంటగలిసిపోయింది. కొద్దిరోజుల క్రితం -ఏపీకి చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్ గంజాయిని తరలిస్తూ బాలానగర్ టాస్క్ ఫోర్స్ చేతికి చిక్కారు. వివరాల్లోకి వెళ్తే -బాచుపల్లిలో గంజాయి అమ్మడానికి ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు బాలానగర్ ఎస్వోటీకి సమాచారమందింది. సోదాలు చేపట్టిన పోలీసులు ఒక వాహనాన్ని ఆపి తనిఖీలు చేశారు. అందులో 22 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఆ గజాయి విలువ సుమారు 8 లక్షలు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరినీ విచారిస్తే -కాకినాడలోని మూడో బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌గా తేలింది. గంజాయి సరఫరా ద్వారా పెద్దమొత్తంలో డబ్బు సంపాదించవచ్చనే ఆశతో.. డ్యూటీకి సెలవుపెట్టి గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు పోలీసు విచారణలో తేలింది. జగన్ పాలనలో ఆంధ్ర దుస్థితిని అర్థం చేసుకోడానికి ఇదొక చిన్న ఉదంతమే.

-రావి రాధాకృష్ణమూర్తి

# డ్వాక్రా సంఘాల సృష్టికర్త నారా చంద్రబాబునాయుడు

- పూసపాటి అదితి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం



విజయనగరం (చైతన్యరథం): డ్వాక్రా సంఘాల సృష్టికర్త.. మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడని తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 9వ, 10వ మరియు 11వ డివిజన్ లలో "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశము" నిర్వహించారు.

అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అని వివరించారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు.

అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మహిళలందరికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి, కంది శమంతకమణి, చింతల వీరలక్ష్మి, పద్మలత, రౌతు పద్మ, సుంకరి సునీత, మణి కుమారి, బేగం తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తా



- యడవల్లి శంఖారావం కార్యక్రమంలో ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తానని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... గ్రామంలో తెలుగు దేశం జెండాను ఆవిష్కరించి, ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేనల ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించి కర పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ... గిద్దలూరు నియోజకవర్గంలో ప్రత్యర్థులు ఎన్ని కుయుక్తులు పన్నిన రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఘనవిజయం సాధించి తీరుతానన్నారు. పక్క నియోజకవర్గాల నుంచి వచ్చిన వలస నాయకులను నమ్మే పరిస్థితులలో గిద్దలూరు ప్రజలు లేరని, గతంలో రెండుసార్లు ఇతర నియోజకవర్గ నాయకులను నమ్మి మోసపోయారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో గిద్దలూరు నియోజకవర్గంలో మరియు గ్రామాల్లో ఎంతో అభివృద్ధి, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించానని నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులనే భావనతో సేవ చేశానే తప్ప ఏ ఒక్క రోజు రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేయలేదన్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గ ప్రజలతోనే ఉన్నానని, గత 15 ఏళ్లుగా రాయకీయంగా గిద్దలూరు నియోజకవర్గంలోనే ఏ సమయంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉన్నానే తప్ప, పక్క నియోజకవర్గాలకు పోలేదన్నారు. రాబోయే ఎన్నికలు గిద్దలూరు నియోజకవర్గంలో స్థానికంగా ప్రజల మధ్య నివాసం ఉండే నాకు, పక్క నియోజకవర్గాల నుండి వలస వచ్చే నాయకులకు అని, గిద్దలూరు ప్రజలు ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి స్థానికుడనైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, పక్క నియోజకవర్గాల నుండి గిద్దలూరుకు వలస వచ్చే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# మార్పుకి వేదికగా తెలుగుదేశం-జనసేన-బీజేపీ ప్రజాగళం

– ప్రజాగళం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు

**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఈ నెల 17న బొప్పూడి సమీపంలో జరగనున్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ ప్రజాగళం బహిరంగ సభ ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలవనుంది.. ప్రజలంతా ఎదురుచూస్తున్న మార్పుకి వేదిక కాబోతుందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి దెబ్బకు వైకాపా నాయకులు పోటీ చేయాలా? వద్దా? అనే దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆయన అభిప్రాయపడ్డారు. చాలాచోట్ల ఇప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను తేల్చుకోలేకపోవడం, రెండు మూడుసార్లు ఇన్‌ఛార్జులను మార్చినా ఆ పార్టీకి సరైన అభ్యర్థులు దొరక్కపోవడమే క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులకు నిదర్శనమన్నారు. ఆదివారం బొప్పూడి సమీపంలో జరగనున్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి భారీ బహిరంగ సభా ప్రాంగణాన్ని మూడు పార్టీల నేతలు సందర్శించారు. సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం మూడు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లుగా ఒక దుర్మార్గుడి పాలనలో ప్రజలు అనేక కష్టాలు, ఇబ్బందులు పడ్డారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ఏ హక్కుని వినియోగించుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదిలిపోతుందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. నిండు



మనసుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభంజనంతో వైకాపా అభ్యర్థులు, నాయకుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా తయారైందన్నారు. ప్రజాస్వామ్య పాలన కోసం ఐదు కోట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కూటమికి లభిస్తున్న ఆదరణతో 175కి 175 గెలిచిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రసంగం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అధికార దుర్వినియోగం జరిగిందన్నారు నాదెండ్ల మనోహర్. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు.

# చిత్తూరు జిల్లాలో 14 స్థానాల్లో టీడీపీ గెలుపు

- ధీమా వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.బి సుధాకర్ రెడ్డి



చిత్తూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలోని 14 స్థానాల్లో టీడీపీ గెలిచి పూర్వవైభవం సాధిస్తుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 1983, 1994 అప్పుడున్న 15 స్థానాల్లో 14 చోట్ల విజయం సాధించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2019లో ఒక స్థానం గెలిచిన టీడీపీ ఈ సారి మొత్తం స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. చంద్రబాబు అన్ని వర్గాలకు న్యాయం కలిగే విధంగా గెలుపు అవకాశాలు ఉన్న వారికే టిక్కెట్లు ఇచ్చారని తెలిపారు. తన కుమారుడు ఎన్.బి హర్షవర్ధన్‌రెడ్డికి టికెట్టు రాకపోవడం పట్ల తనకు ఎలాంటి అసంతృప్తి లేదన్న ఆయన... ఉమ్మడి జిల్లాలో ఐదుగురు రెడ్లకు టికెట్లు కేటాయించడంతో తన కుమారుడికి టిక్కెట్ దక్కలేదన్నారు. తిరుపతి నియోజకవర్గ టిక్కెట్ జనసేనకు కేటాయించడంతో బలిజ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఆ పార్టీ ఎంపిక చేయడం జరిగిందన్నారు. కుప్పంలో చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజారిటీ సాధిస్తారని సుధాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. పుంగనూరు నియోజక వర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి డిపాజిట్టు కూడా రాదని, అక్కడ తమ పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి భారీ మెజార్టీ సాధించి రికార్డ్ సృష్టించడం ఖాయమని జోస్యం చెప్పారు. నగరిలో మంత్రి రోజా, చంద్రగిరిలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అక్కడి ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిస్తారని, మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ వైసీపీ అభ్యర్థులకు ఓటమి తప్పదన్నారు. వైసీపీ అభ్యర్థుల్లో అధిక శాతం అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారేనని, రాష్ట్రంలో టీడీపీ పవనాలు బలంగా వీస్తున్నాయని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీపీఎస్సీని భ్రష్టు పట్టించిన ప్రభుత్వం పై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు

- టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బెవర భరత్



విజయనగరం (చైతన్యరథం): ఏపీపీఎస్సీని జగన్ వైసీపీఎస్సీగా మార్చేసి పూర్తిగా భ్రష్టు పట్టించారు. టీడీపీ హయాంలో 169 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి 2018లో నోటిఫికేషన్ ఇచ్చాము. అధికారంలోకి వచ్చిన వైసీపీ, గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలకు పాల్పడింది. గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలను నిర్ధారిస్తూ మెయిన్స్ ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ, ఈ వైకాపా ప్రభుత్వం నిరుద్యోగులకు చేసిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం బాధాకరమని బెవర భరత్, గేదెల సతీష్ అన్నారు.



కడప నగరంలోని 37వ డివిజన్ అప్సర్ ఖాన్ కాలనీ ప్రాంతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప మాధవి రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి గడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు.

# ఎన్నికల వేళ వైసీపీ హత్యలకు కుట్ర

- గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టించాలనుకున్నారు
- నాగసముద్రం గ్రామ సంఘటనే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ
- కోడ్ వస్తోంది.. ఎవరూ భయపడవద్దన్న.. మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం) :** ఎన్నికల వేళ వైసీపీ నాయకులకు హత్యలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో జరిగిన సంఘటనేనని అన్నారు. గురువారం సాయంత్రం గ్రామంలో చిన్నపాటి ఫ్లెక్సీ వివాదం తలెత్తగా.. గ్రామపెద్దల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. అయితే రాత్రి 9గంటల సమయంలో దండు ఓబిలేసు ఇంటి వద్దకు కనగానపల్లి మండల వైసీపీ నేత, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు రెండు స్కార్పియో వాహనాల్లో 11మందితో కలసి వచ్చారు. ఓబిలేసును బయటకు రారా అంటూ అరవడంతో గ్రామస్థులంతా చుట్టుముట్టారు. ఆగ్రహించిన గ్రామస్థులు వారిపై తిరుగుబాటు చేశారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లారు. ఈ సంఘటనపై ఓబిలేసు మాట్లాడుతూ అమర్నాథ్ రెడ్డి వచ్చే కొద్ది సమయానికి ముందు ఎస్ఐ తనకు ఫోన్ చేసి గ్రామంలో ఎవరూ బయట ఉండవద్దని.. మీ ఇంటి వద్ద కూడా ఉండకూడదని చెప్పారన్నారు. అందుకే తాను అందర్నీ ఇళ్లకు పంపించానన్నారు. నేను ఒంటరిగా ఇంట్లో ఉన్నానని తెలుసుకున్న తర్వాత అమర్నాథ్ రెడ్డి వాహనాల్లో వచ్చారని.. ఆ సమయంలో ఎస్ఐ కూడా గ్రామంలో ఎవర్నీ బయటకు రాకుండా చేశారన్నారు. గ్రామస్థులు తిరగబడటంతో వారిని అక్కడి నుంచి ఎస్ఐ పంపించారని.. అదే సమయంలో సీఐ కూడా గ్రామానికి వచ్చారన్నారు. ఇదంతా ఒక పక్కా పథకం ప్రకారం జరిగిందని ఆరోపించారు.

**ఎన్నికల్లో భయపట్టేందుకే ఈ హత్య కుట్రలు**

గ్రామంలో చిన్నపాటి వివాదం జరిగితే.. అసలు పక్క మండలానికి చెందిన అమర్నాథ్ రెడ్డి రాత్రి వేళ నాగసముద్రం ఎందుకొచ్చారని పరిటాల సునీత ప్రశ్నించారు. గురువారం రాత్రి జరిగిన సంఘటన విషయం తెలుసుకున్న సునీత.. గ్రామానికి వెళ్లి అందర్నీ పరామర్శించారు. అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయని గ్రామాల్లో అందర్నీ భయపెట్టాలని చూస్తున్నారన్నారు. అందుకే ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రధాన అనుచరుడైన అమర్నాథ్ రెడ్డికి గ్రామంలో ఏం పని ఉందని ప్రశ్నించారు. గ్రామస్థులు అడ్డుకోకపోయి ఉంటే ఓబిలేసును చంపేసిండే వారేమోనని అన్నారు. మహిళల్ని కూడా దూషించారని.. గ్రామస్థులంతా రాత్రి నిద్ర లేకుండా గడిపారన్నారు. పైగా ఎస్ఐ, సీఐ దగ్గరుండి వారిని పంపించినట్టు గ్రామస్థులు చెబుతున్నారన్నారు. ఇవాళో రేపో ఎన్నికల కోడ్ వస్తుందని.. ఇప్పుడు కూడా మీరు వైసీపీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎన్నికల కమిషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని.. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని.. దీనికి అందరూ మూల్యం చెల్లించుకుంటారని నాయకులకు ధైర్యం చెప్పారు. పోలీసులు ఇలా వారికి వత్తాసు పలుకితే మా వైపు నుంచి ప్రతిఘటన చూస్తారని సునీత హెచ్చరించారు...

## వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిదే



- నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

**పెనుకొండ (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన బిజెపి ,పార్టీలతో ముందుకు వెళ్తున్నామని జగన్ రెడ్డి పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరమగీతం పాడబోతున్నారని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమితో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన బిజెపి ,పార్టీలతో ముందుకు వెళ్తున్నామని జగన్ రెడ్డి పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరమగీతం పాడబోతున్నారు. ఏబీపీ- సీఓటర్, న్యూస్ 18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది.తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేశాయి. జగన్ రెడ్డి గద్దె దిగే రోజు దగ్గర్లోనే ఉందని, ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం అవుతోంది.జగన్ మోహన్ రెడ్డి అక్రమ, అవినీతి పాలన ముగింపు దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలుస్తున్నారని సర్వే గణాంకాలే పేర్కొంటున్నాయి.జగన్ అరాచక పాలనకు ముగింపుకు కౌంట్ డౌన్ ఇప్పటికే మొదలైందని సవితమ్మ పేర్కొన్నారు.అలాగే ఏపీ ప్రజానీకం కూడా ఏపీపీఎస్సీలో జరిగిన కుంభకోణానికి జగన్ రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని జగన్ కు ఏ మాత్రం నైతిక విలువలు, విశ్వసనీయత, ఉన్న తక్షణమే రాజీనామా పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా గెలుపుతో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందాం

- మామ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తా
- పల్లె సింధూర రాకతో జనసంద్రంగా మారిన పుట్టపర్తి



**పుట్టపర్తి (చైతన్యరథం):** పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో మంచి మెజారిటీతో విజయం సాధించి చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇస్తామని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 27 ఏళ్లుగా టీడీపీ తరపున రాజకీయంగా సేవలు అందించిన పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో భారీ మెజారిటీతో టీడీపీ విజయం సాధిస్తుందని ఆమె అన్నారు. శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి గ్రామ సరిహద్దులో ఆమెకు మద్దతుగా టీడీపీ అభిమానులు భారీ కాన్వాయ్‌తో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డితో పాటు ఆమె భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్తి చంద్రశేఖర్‌కు అపూర్వ స్వాగతం పలికారు. టీడీపీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి డప్పు వాయిద్యాలతో యువత, మహిళలు నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ పూలవర్షం కురిపిస్తు స్వాగతం పలికారు.

ఈ ఎన్నికల ర్యాలీలో టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ర్యాలీ కొడవగాని పల్లి నుంచి మైలేపల్లి కొత్తచెరువు సర్కిల్ వరకు సాగింది కొత్తచెరువు నెహ్రూ సర్కిల్లో ఎన్టీఆర్, అంబేద్కర్, వాల్మీకి, శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి బుక్కపట్నం చెరువు కట్ట మీదుగా బుక్కపట్నం ఊరవీధుల్లో ర్యాలీ నిర్వహించి జానకాంపల్లి కర్ణాటక నాగిపల్లి పుట్టపర్తి పురవీధుల మీదుగా గణేష్ సర్కిల్ వరకు సాగింది. అక్కడ బాణాసంచా కాల్చి డప్పు వాయిద్యాలతో యువత మహిళలు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. అక్కడ టీడీపీ అభిమానులు ఏర్పాటుచేసిన భారీ క్రేన్ గజమాల వేసి ఆమెకు స్వాగతం పలికారు. గణేష్ సర్కిల్ నుంచి ర్యాలీ ప్రారంభమై ఎనుములపల్లి సర్కిల్, బ్రాహ్మణపల్లి మీదుగా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా పల్లె నివాసానికి చేరుకుంది.

## రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి జగన్

- ప్రొద్దుటూరు టీడీపీలోకి వైసీపీని నుంచి చేరికలు



**ప్రొద్దుటూరు (చైతన్యరథం):** ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని నియోజకవర్గ టీడీపీ నేత వరదరాజులరెడ్డి వ్యాఖ్యానించారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు చమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. శుక్రవారం పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి వరదరాజుల రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు ఓటు అడిగే అర్హత లేదని మద్యపాన నిషేదం చేసే ఓట్లు అడుగుతునాన్న వ్యక్తి ఇప్పుడు మోహం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. జగన్ పై నమ్మకం లేకనే అనేక మంది నేడు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ గెలిపించుకు తీరుతామని పార్టీలో చేరిన పలువురు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు

- పార్టీ కండువాతో ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం) :** మండలంలోని వగరురు గ్రామనికి వైసీపీ నాయకులు మంత్రాలయం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా వగురురు నుంచి 20 కుటుంబాలను తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు.. చంద్రబాబు నాయుదుని సీఎం చేయడమే మనందరి లక్ష్యమని ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామంలోనూ టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరు శాయశక్తుల కృషి చేయాలని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిలుపునిచ్చారు. ఈరోజు ఎక్కడ చూసినా టిడిపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని టీడీపీ అధికారంలోకి రావడం తథ్యం అని కాబోయే ఎమ్మెల్యే ఎన్. రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమం లో వగరురు వీరారెడ్డి, గోవిందు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో పరాకాష్టకు చేరిన విధ్వంసం

## – 4వ డివిజన్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రచారం

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విధ్వంసం పరాకాష్టకు చేరిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ, జనసేన, బీజేపీలు ఉమ్మడి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ వెంకటేశ్వర నగర్ కాలనీ, పార్కు ఏరియాలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శుక్రవారం ఉదయం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విధ్వంసం పరాకాష్టకు వెళ్ళిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేదని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అది జరిగిందన్నారు. ఇక రాష్ట్రంలోని వ్యక్తులకు చెందిన ఆస్తులకు సంబంధించిన పత్రాలు కూడా తన దగ్గరే ఉంటాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా ప్రకటించారన్నారు. ఈ ప్రకటన చేసిన అనంతరం ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మన ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. రూ.11 లక్షల కోట్ల అప్పులు తెచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందులో 8 లక్షల కోట్ల రూపాయలు ఎమయ్యాయంటే సమాధానం చెప్ప లేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా సరఫరా అవుతుందని, రోడ్ల పక్కనే గంజాయి



సేవిస్తూ స్థానికులతో వివాదాలు పడుతున్నారని చెప్పారు. ఈ విషయాలు అన్ని ప్రజలు ఆలోచించాలని, సమాజ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు. నగదు బదిలీ పథకాన్ని, డ్వాక్రా సంఘాలను మొదటిగా ప్రారంభించింది చంద్రబాబునాయుడేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని లేకపోతే రాష్టానికి, యువతకు తీరని నష్టం జరుగుతుందని గద్దె రామమోహన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్ లతో పాటు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# భాజాపా నాయకులతో సమావేశమైన సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారి గుంటూరు జిల్లా ఇంచార్జీ తమనంపూడి రామకృష్ణారెడ్డి స్వగృహం నందు కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజాపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు నియోజకవర్గ భాజాపా నాయకులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా నన్ను గెలిపించాలని, తరువాత ఎవరికి ఏఅవసరం వచ్చిన వారికి వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం తమనంపూడి రామకృష్ణారెడ్డి, నడింపల్లి సుబ్బరాజు, గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు మరియు కొత్తపేట నియోజకవర్గంలోని 4 మండలాల భాజాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి భారీ విజయం తథ్యం

**- టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అత్యధిక సీట్లు గెలిచి భారీ విజయం తథ్యమని.. ఆంధ్రాలో ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయబో తోందని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు.. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గడిచిన 4 సంవత్సరాల 10 నెలల కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, ఏవర్గం వారు కూడా సంతోషంగా లేరని అతని పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఇదే విషయాన్ని జాతీయ సర్వే సంస్థలు చేపడుతున్న సర్వేల్లో తేటతెల్లమవుతోంది. ఇటీవల న్యూస్18 మెగా సర్వేలో అలాగే ఎబిపి- సి ఓటర్ సర్వేల్లో అత్యధికంగా 20కి పైగా లోక్ సభ స్థానాలను టిడిపి బిజెపి జనసేన కూటమి గెలుచుకోబోతున్నాయని తేల్చి చెప్పడం జగన్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. గ్రూప్1 పరీక్షల విషయంలో జరిగిన అవినీతి అక్రమాలు తీరు చూస్తుంటే అవినీతి అక్రమాల అడ్డ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంగా చెప్పవచ్చని నవీన్ అన్నారు.

# భారీ విజయం సాధించబోతున్న టీడీపీ కూటమి

### -విశ్వాసం వ్యక్తం చేసిన డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి భారీ విజయం సాధించబోతుందని టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ - జనసేన- బీజేపీ ఉమ్మడిగా ఎన్నికల్లో పోటీకి దిగుతుండటంతో తాడేపల్లి ప్యాలెస్ వర్గాల్లో అలజడి రేగిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం చేశారని, జగన్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. జగన్ పాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఈ విషయాన్ని జాతీయ సర్వే సంస్థలు సైతం చెబుతున్నాయని, ఎన్డీయే కూటమి 20 ఏంపీస్థానాల్లో విజయం సాధించబోతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? ఎప్పుడు జగన్ పీడ విరగడి అవుతుందా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

2018 గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అవినీతి రాజ్యమేలుతోందని, గౌతమ్ సవాంగ్ ఛైర్మన్ అయ్యాక ఏపీపీఎస్సీని భ్రష్టుపట్టించారని అన్నారు. ఏపీపీఎస్సీ కార్యదర్శిగా వ్యవహరించిన సీతారాంజనేయులు అక్రమాల్లో భాగస్వామిగా ఉన్నారని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ రెడ్డికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. టీడీపీ బీసీసెల్



రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ... నేడు మధ్యాహ్నం నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రాబోతుందని ఎన్నికలు పూర్తి అయ్యే వరకు టీడీపీ కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొప్పూడిలో 17న జరుగనున్న సభను విజయవంతం చేయాలని అయితాబత్తుల పిలుపు



**అమలాపురం (చైతన్యరథం):** 17వ తేదీన గుంటూరు జిల్లా చిలకలూరిపేట లో బొప్పూడిలో జరుగనున్న తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి సభను విజయవంతం చేయాలని అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఉప్పాలగుప్తాం మండల అధ్యక్షులు అరిగెల నానాజీ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ జనరల్ బాడీ, మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ ఇన్చార్జి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పూడిలో జరుగనున్న తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి సభ కు అమలాపురం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ,జనసేన పార్టీ, బిజెపి పార్టీల కూటమి కలయికలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా పాల్గొని ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేయాలని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తంమండల అధ్యక్షులు అరిగెల నానాజీ. అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత గొలకోటి చిన్న,నిమ్మకాల సూరిబాబు,చిక్కం పెద్దబ్బులు,చీకట్ల యేసుబాబు, చిక్కం కాసుబాబు, పందు వెంకటేశ్వరరావు, ఆకుల రమణ, మల్లాడి వెంకట రమణ.ఉప్పలగుప్తం మండల క్లస్టర్లు ,యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ సెక్రటరీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా వివిధ పదవులలో ఉన్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఓటర్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## - పోలింగ్ కేంద్రాలపై ఉన్న వైసీపీ రంగులు తొలగించాలి - టీడీపీ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు శుక్రవారం ఉదయం గన్నవరం నియోజకవర్గ కేంద్రం గన్నవరం మండల తహసీల్దార్ వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని 4 మండలాలకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల ద్వారా ఈనెల 1వ తారీకు నుంచి 14వ తారీకు వరకు ఓటరు దరఖాస్తుల జాబితాలు, పరిష్కారం వివరాలు అందజేసే నిమిత్తం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం గన్నవరం శాసనసభ నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల నమోదు అధికారి, గన్నవరం మండల తహసీల్దార్ ఎన్.ఎస్.పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గత సమావేశాలలో అనేకసార్లు వివిధ రాజకీయ పార్టీల తరఫున నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న 306 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడి భవనాలపై ఉన్న ముఖ్య మంత్రి జగన్‌మోహనరెడ్డి చిత్ర పటం, వైసీపీ రంగులను తొలగించలేదని... దీని ప్రభావం పోలింగ్ లో పాల్గొనే ఓటర్లపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. వెంటనే వాటిని తొలగించాలని కోరారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 4,500 మంది మృతుల ఓట్లు తొలగించాలని నియోజకవర్గ టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు ఇప్పటికే ఫిర్యాదు చేశారని దానిపై చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ఓటర్ల నమోదు ఫారం-6కు సంబంధించి 321 దరఖాస్తులు, తొలగింపులకు సంబంధించి ఫారం -7 దరఖాస్తులు 255 పేరు మార్పులకు సంబంధించి ఫారం-8 దరఖాస్తులు 269 పెండింగ్‌లో ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలి అని ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు కోరారు. ఈ విషయాలపై స్పందించిన అధికారులు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# విజయవాడ పశ్చిమలో బలంగా టీడీపీ

**- వచ్చే ఎన్నికల్లో పశ్చిమ సీటును కైవసం చేసుకోవడం ఖాయం**
**- టీడీపీ నేత కేశినేని శివనాథ్ వెల్లడి**



**విజయవాడ (చైతన్యరథం) :** అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా తన స్వప్రయోజనాల కోసమే పనిచేశారని విజయవాడ టీడీపీ నేత కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో పశ్చిమ సీటునను కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో నిర్వహించిన, పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో నియోజకవర్గ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... గతంలో టీడీపీ గుర్తుపై గెలిచిన కొంతమంది నేడు పార్టీని వదిలిపోయారని దీంతో పార్టీలో ఇన్నాళ్లుగా నెలకొన్న ప్రతిష్టంభన తొలిగినట్లైందన్నారు. గతంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అనేక గ్రూప్ రాజకీయాలు ఉండేవని, నేడు ఎలాంటి సమ్యలు లేవన్నారు. పశ్చిమ సీటు ఎవరికి ఇచ్చినా గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. ఒకప్పుడు కమ్యూనిస్టుల అధిపత్యం ఉండే పశ్చిమ నియోజకవర్గాన్ని బుద్ధావెంకన్న, నాగుల్ మీరా ఎంతో కృషి చేసి టీడీపీకి అడ్డాగా మార్చేశారని అన్నారు. స్వప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని బుద్ధావెంకన్న, నాగుల్ మీరా తమ పదవులను త్యాగం చేశారని సైకో పాలనను అంతమొందిచడమే లక్ష్యంగా పనిచేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల నేపథ్యంలోనే బీజేపీతో పొత్తుపెట్టుకోవడం జరిగిందని, జగన్ పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా సర్వనాశనమైందన్నారు. రేపు చిలకలూరిపేటలో జరిగిన బహిరంగ సభకు ప్రతిఒక్కరూ హాజరై సభను విజయవంతం చేయాలని కేశినేని శివనాథ్ కోరారు.

టీడీపీ నేత బుద్దా వెంకన్న మాట్లాడుతూ... బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, ఎన్ని ఇబ్బందులు వచ్చిన పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటున్నానని. పొత్తు ధర్మాన్ని పాటిస్తానని అన్నారు. విజయవాడ ఎంపీగా ఉన్న నాని పోయి చిన్ని రావాలని మెజారిటీ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమని, వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు యేదుపాటి రామయ్య, కామా దేవరాజ్, సుంకా శీను, బీజేపీ నేత శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సభను విజయవంతం చేయాలి

**- శ్రేణులకు మాజీమంత్రి దేవినేని ఉమా పిలుపు**
**- పార్టీ నేతలతో కలిసి సభ ఏర్పాట్లు పరిశీలన**

**చిలకలూరిపేట (చైతన్యరథం):** నవ్యాంధ్ర భవిష్యత్‌కు దశ-దిశ చూపే విధంగా ఎన్డీఏ కూటమి సభ దద్దరిల్లాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం సభ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో తెలుగుదేశం - జనసేన - బీజేపీ నేతలు అందరూ ఏకతాటిపైకి వచ్చారని అన్నారు. తమ కూటమి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కూకట వేళ్లతో పెకలించి వేస్తుందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించే భారీ బహిరంగసభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ దశ, దిశ నిర్దేశించబోతోందని తెలిపారు. ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ హాజరుకాబోతున్న సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో మైలవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బహిరంగ సభకు క్లస్టర్ యూనిట్ పోలింగ్ బూత్ సాధికార సారథులు ముఖ్య నేతలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.



# కలిసి రండి ఊళ్లను మార్చేద్దాం



**- సమస్యల్ని ఊరి నుండి తరిమేద్దాం**
**- ఊరు బాగుపడితే మన బతుకులు బాగుపడినట్లే**
**- 'పల్లెబాట'లో గ్రామాల అభివృద్ధికి నడుంబిగిద్దామని వర్ల కుమార్ రాజా పిలుపు**

**పామర్రు (చైతన్యరథం):** మన గ్రామం మన బాధ్యత నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్లకుమార్ రాజా చేపట్టిన పల్లె బాట కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ మేరకు మొవ్వ మండలం పెదపూడి గ్రామంలో పల్లెబాట 40వ రోజు పర్యటించారు. జగన్ రెడ్డి పాలనలో గ్రామ స్వరాజ్యం నేతి బీరలో నెయ్యిలా తయారైంది. గ్రామాల నిధులు బొక్కేశాడు. గ్రామాల్లో రోడ్లు లేవు. తాగునీరు అందని దుస్థితికి జగన్ రెడ్డే కారణమని ధ్వజమెత్తారు. మన గ్రామాలను మనం బాగు చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. జగన్ రెడ్డి పంచాయతీల నిధులు బొక్కేస్తే స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గ్రామాల్లోని మట్టి, ఇసుక దోచుకుంటున్నాడు. ప్రతి గ్రామాన్నీ సమస్యలకు కేంద్రంగా మార్చాడు. స్థానిక సంస్థలకు చెందిన నిధులు బొక్కేసి, పంచాయతీలను నిర్వీర్యం చేశాడు. వీధి దీపాలు వేయడానికి, రోడ్లపై గుంతలు పూడ్చడానికి కూడా సర్పంచులు దేబిరించే పరిస్థితిని జగన్ రెడ్డి కల్పించాడు. ఇలాంటి దుర్మార్గుల పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కదం తొక్కాలని పిలుపునిచ్చారు. మన ఊరిని బాగు చేసుకోవడం మన బాధ్యత. మన ఊరు బాగున్నప్పుడే మనమూ బాగుంటాం. అభివృద్ధికి చేరువ అవుతాం. చిన్నతనం అనుకోకుండా కష్టబడి మన ఊళ్లను అభివృద్ధి చేసుకుందాం. రాష్ట్రం నుండి జగన్ రెడ్డిని, నియోజకవర్గం నుండి కైలే అనిల్ కుమార్ ను తరిమికొడదామని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు.

# మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం!

**- వైసీపీ పాలనలో మహిళలకు కరువైన రక్షణ**
**- గుంటూరులో మహిళా సమన్వయ సమావేశం**
**- పాల్గొన్న టీడీపీ నేతలు**



**గుంటూరు (చైతన్యరథం):** మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, వైసీపీ ఐదేళ్ల పాలనలో మహిళలకు రక్షణ లేదని గుంటూరు టీడీపీ ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుంటూరు పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ మహిళలతో ప్రత్యేకంగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... వైసీపీ పాలనలో నిత్యావసర ధరలు ఆకాశంలో విహరిస్తున్నాయని, నిరుద్యోగం తాండవం చేస్తుందన్నారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోవడంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. సంక్షేమం పేరుతో వైసీపీ ప్రభుత్వం అప్పులు చేస్తూ ప్రజల్ని దోచుకుంటుందన్నారు. మద్యపాన నిషేదం చేసే ఓట్లు అడుగుతానన్న జగన్‌కు ఎన్నికల్లో పోటీ చేసే అర్హతలేదని, రాష్ట్రంలో మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చేశారని మండిపడ్డారు. నాశిరకం మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. సెంటు పట్టాల పేరుతో నిరుపేదల్ని జగన్ మోసం చేశారని, టీడీపీ హయాంలో 90 శాతం పూర్తైయిన టిడ్కో ఇళ్లను కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళాసాధికారతకు అండగా నిలిచిందని, మహిళాశక్తిని మహాశక్తిగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందజేస్తామన్నారు. వైసీపీ రాక్షస పాలనతో మహిళలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిపించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని పెమ్మసాని వ్యాఖ్యానించారు.

ప్రత్తిపాడు నియోకజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఏపీని అత్యాచారాలకు, హత్యలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చేశారని మండిపడ్డారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న దుర్మార్గులకు జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు రక్షణ కల్పిస్తున్నారని, ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలోనే మహిళపై హత్యాచారం జరిగితే ఇంతవరకు నిందితుడిని పట్టుకున్న పాపాన పోలేదన్నారు. జగన్ రెడ్డి కేబినెట్ లో అత్యంత నిస్సహాయ శాఖగా చెప్పుకోవాల్సి వస్తే అందులో హోమ్ శాఖ ముందుంటుందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు టీడీపీని గెలిపించాలని రామాంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులతో పాటు టీడీపీ సీనియర్ నేత మాకినేని పెదరత్తయ్య, భీమినేని వందనాదేవి, అన్నాబత్తుని జయలక్ష్మి, ఉప్పుటూరి సుజాత, తుమ్మల శేషమ్మ, వీరగంధం చెంచులక్ష్మి, ఖాసీంశెట్టి మాధవి, నక్కల శైలజ, పిడికిటి లక్ష్మి గణేష్, బలా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీసాయి ప్రియను ఆశీర్వదించండి

**- శ్రేణులకు కురుగొండ్ల రామకృష్ణ పిలుపు**



**వెంకటగిరి (చైతన్యరథం):** నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా లక్ష్మీసాయి ప్రియను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని శ్రేణులకు కురుగొండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. తన రాజకీయవారసురాలుగా లక్ష్మీసాయిప్రియను ఆదరించాలని కోరారు. శుక్రవారం అభ్యర్థి లక్ష్మీసాయిప్రియతో కలిసి నియోజకవర్గస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న పాలనకు చరమగీతం పాడాలని కోరారు. జగన్ ప్రభుత్వం అత్యంత అవినీతి పాలన సాగిస్తోందని అన్నారు. లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియాలు రాజ్య మేలుతున్నాయని, ఎమ్మెల్యేలు, వైసీపీ నేతలు పెద్ద ఎత్తున భూములు దోచుకుంటున్నారని ఆరోపించారు. లిక్కర్ మాఫియా కారణంగా కల్తీ, నకిలీ మద్యం సేవించి ఎంతోమంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ప్రజలను తాగుబోతులుగా తయారు చేసి, అనారోగ్యాలపాలు చేసి రూ.36 వేల కోట్లు ట్యాక్సుల రూపంలో గుంజేస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ -జనసేన- బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన ప్రణవ్



**విజయవాడ (చైతన్యరథం):** ఏపీపీఎస్సీలో గ్రూప్ -1 ఉద్యోగాల అవకతవకల్లో జరిగిన రూ.150 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్ గోపాల్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు, ఆధ్వర్యంలో నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా ముట్టడిని అడ్డుకున్న పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంలా మారిందని జగన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పోలీసులు టీఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత నాయకుల మధ్య వాగ్వాదం ఉద్రిక్తత.ఎం.వి.ప్రణవ్ గోపాల్,శ్రీరామ్ చినబాబు టీడీపీ శ్రేణులతో దురుసుగా ప్రవర్తించి పోలీసులు దాడి చేశారు. పలువురికి గాయాలయ్యాయి.

## ఎట్టకేలకు థియేటర్లలోకి

# ధృవ నక్షత్రం!

### ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా విడుదల

స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ దశాబ్దాల కల ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. అప్పుడెప్పుడో 2013లో ప్రారంభించిన ధృవ నక్షత్రం సినిమా అన్నీ అడ్డంకులను దాటుకుని విడుదలకు సిద్ధమైంది. ముఖ్యంగా ఏడాదిన్నర గా ఊరిస్తూ వచ్చిన ఈ చిత్రం రిలీజ్ డేట్‌ను ముచ్చటగా ఆరోసారి ప్రకటించడమే కాక మార్చి 29న విడుదలై తీరు తుంది. ఎలాంటి అనుమానాలు అవసరం లేదంటూ



మేకర్స్ స్పష్టం చేశారు. దీంతో కొన్నేండ్లుగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సినిమా రాక కోసం ఎదురు చూస్తున్న అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.


సూర్య సన్నాఫ్ కృష్ణన్ వంటి హిట్ తర్వాత ప్రముఖ దర్శకుడు గౌతమ్ మీనన్ దర్శకత్వంతో పాటు నిర్మాతగా 2013లో సూర్య హీరోగా ఈ చిత్రాన్ని స్టార్ట్ చేశారు. మధ్య లోనే సూర్య ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవడంతో 2015లో ఆస్థానంలోకి జయం రవిని తీసుకుని కొంతమేర షూట్ కూడా చేశారు. కానీ జయం రవి కూడా మిడిల్‌లోనే వెళ్లి పోవడంతో విక్రమ్‌తో మళ్లీ మొదలు పెట్టారు.

దీంతోపాటు సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఈ సినిమా నుంచి తప్పుకోగా హరీశ్ జయరాజ్ వచ్చి చేరాడు. అదేవిధంగా హీరోయిన్ల విషయంలోనూ సేమ్ ఇలానే జరిగి త్రిష, నయనతార, సమీరారెడ్డి, అసిన్, అను ఇమ్మాన్యుయేల్, అమలా పాల్ అంటూ అర దజన్ మంది కథానాయికలకు పైగానే ఈ సినిమాలోకి వచ్చి వెళ్లిపోగా చివరకు మన తెలుగమ్మాయి రీతూ వర్మ రాకతో సమస్యకు చెక్ పడింది. హీరోహీరోయిన్లు మారినప్పుడల్లా రీ షూట్లు చేస్తూ వచ్చారు.

ముఖ్యంగా దర్శకుడు గౌతమ్ మీననే ఈ సినిమాకు నిర్మాత కావడంతో ఆర్థిక సమస్యలు తీవ్రంగా ఎదురవడం తో డబ్బులు కూడినప్పుడల్లా షూటింగ్ చేసుకుంటూ ముందుకు వెళ్లారు. చాలా దేశాల్లో ఈ సినిమా చిత్రీ కరించాల్సి రావడం, అదే సమయంలో కరోనా తాండవం ఇలా సమస్యలన్నీ చుట్టు ముట్టడంతో ఓ అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనక్కన్నట్లుగా గౌతమ్ మీనన్ పరిస్థితి తయారైంది. దీనిని నుంచి బయట పడేందుకు ఆయన డైరెక్ట్‌గా నటనలోకి దిగి వరుసగా చిత్రాలలో యాక్ట్ కూడా చేశారు.

అక్కడ వచ్చిన డబ్బుతో ధృవనక్షత్రం సినిమాను పూర్తి చేసి చివరకు 2023 దీపావళి విడుదలకు ప్లాన్ చేయగా అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాక ఫైనాన్షియర్ల కేసుతో సినిమా మళ్లీ వాయిదా పడింది. తాజాగా ఇప్పుడు ఫైనాన్షియర్లతో ఉన్న అన్ని సమస్య లన్నీ ఓ కొలిక్కి రావడంతో చిత్ర కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించా రు మార్చి 29న ప్రపంచ వ్యాప్తం గా తమిళంతో పాటు తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నట్లు తెలి పారు. దీంతో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అస్వస్థతతో ఆస్పత్రిలో అమితాబ్?



బాలీవుడ్ సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ అస్వస్థతకు గురైనట్లు సమా చారం. శుక్రవారం ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో చేరినట్లు తెలు స్తోంది. ఆయన కాలిలో క్లాట్ ఉండటం వల్ల యాంజియోప్లాస్టీ చేయ బోతున్నారని బాలీవుడ్ మీడియా కథనాలు ప్రచురించింది. అయితే దీనిపై కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనలేదు. ఇటీవల ఆయన బ్లాగ్‌లో 'కల్కి 2898 ఎడీ' చిత్రం గురించి అప్‌డేట్ ఇచ్చారు. గొప్ప అనుభూతి కలిగించే చిత్రంగా తీర్చి దిద్దడానికి టీమ్ అంతా కష్టపడుతోందని ఆయన పేర్కొన్నారు. అనుకున్నట్లుగా సినిమా విడుదల అవుతుందని చెప్పారు.

## నేటి నుంచి జియో సినిమాలో హనుమాన్ మూవీ

### 'కలర్స్ సినీప్లెక్స్' టీవీ ఛానెల్‌లో కూడా టెలికాస్ట్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించిన జియో సినిమా

యువ నటుడు తేజా సజ్జా హీరోగా వచ్చిన హనుమాన్ మూవీ పాన్ ఇండియా హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. విడుదలైన అన్ని భాషల్లో ఈ మూవీ మంచి వసూళ్లు రాబట్టి 2024లో తొలి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇలా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం అందుకున్న హనుమాన్ ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకురెడీ అయింది. ఇన్నాళ్లు ఈ మూవీ ఏ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌పై, ఎప్పుడు విడుదలవు తుందనేది కొంతమేర గందరగోళానికి గురిచేసింది. చివరికి 'జియో సినిమా'లో మార్చి 16న (శనివారం) హనుమాన్ వస్తోంది. అలాగే అదే రోజు 'కలర్స్ సినీప్లెక్స్' టీవీ ఛానెల్‌లో కూడా టెలికాస్ట్ కానుంది. ఈ మేరకు జియో సినిమా తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించింది. జనవరి 12న సంక్రాంతి కానుకగా విడుదలైన ఈమూవీ తొలిరోజు కేవ లం 9.3కోట్లు మాత్రమే రాబట్టింది. కానీ,వారం గడిచేసరికి చాలా ఈజీ గా రూ.100కోట్ల మార్క్‌ను దాటేసింది. ఇందులో అధిక వాటా రెండు తెలుగు రాష్ట్రాలదే. కేవలం మౌత్‌టాక్‌తోనే జనాలు ఈ మూవీకి బ్రహ్మ రథంపట్టారు. తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న హను మాన్ చాలా సులువుగా రూ.200 కోట్ల వసూళ్లు రాబట్టి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇక ఓవర్సీస్ లోనూ ఈసినిమా కనకవర్షం కురిపించిం ది.అక్కడ రూ.56.80 కోట్లు కొల్ల గొట్టింది. ఇలా వరల్డ్‌వైడ్‌గా హనుమా న్ ఏకంగా రూ.293.30కోట్లు రాబట్టింది. యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సినిమాలో తేజా సజ్జాకు జోడిగా అమృత అయ్యర్ నటించింది.



## నార్త్.. సౌత్ తేడా లేదు

మేమంతా ఒకటే.. మేము మేము బాగా నే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉం డాలి..తరచూ స్టార్‌హీరోలు ఫ్యాన్స్‌కు చెప్పే మాట ఇది.పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయా లపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుం టారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరుదశాబ్దాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించిం ది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని ఆ పరి శ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌర వించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభా వం నార్త్‌పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుం ది. అంతే కానీ సౌత్,నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుంది" అని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2'చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. ఈ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది.

## సింగపూర్ స్మాష్ టోర్నీ క్వార్టర్స్‌లో శరత్

సింగపూర్: వెటరన్ టేబుల్ టెన్నిస్ స్టార్ శరత్ కమల్ సింగపూర్ స్మాష్ టోర్నీలో జోరు కొనసాగిస్తున్నాడు. శరత్ తనకన్నా మెరుగైన ర్యాంక్ ఆటగాళ్లను ఓడిస్తూ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాడు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో 88వ ర్యాంకర్ శరత్... వరల్డ్‌నెంబర్ 22 ఒమర్ అస్సర్ (ఈజిప్ట్)పై 11-4, 11-8, 12-10 తేడాతో సునాయాసంగా గెలిచి మరో సంచలనం సృష్టించాడు. అంతకుముందు వరల్డ్‌నెంబర్ 13 దార్కో జోర్గిక్ (స్లొవేనియా)ను సైతం శరత్ మట్టికరిపించాడు. ఇక క్వార్టర్స్‌లో శరత్ ఫ్రాన్స్‌కు చెందిన ఫెలిక్స్ లెబ్రున్‌తో తలపడనున్నాడు. మరోవైపు ఈ ప్రదర్శనతో సింగిల్స్‌లో శరత్ ర్యాంకు మెరుగుకానుండ డంతో ఒలింపిక్ అవకాశాలు కూడా పెరగనున్నాయి.

# కోహ్లీ సత్తా చాటుతాడా?

పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌లో ఇప్పుడు కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా త్వరలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో అతడి స్థానంపై సందేహాలు ముసురుకొన్నాయి. వాస్తవా నికి పొట్టి ప్రపంచకప్‌లో అతడికి అద్భుతమైన రికార్డు ఉంది. కాకపోతే టీ 20ల్లో కొంత గ్యాప్ రావడంతో అతడు బ్యాటింగ్ లయను అందు కోవడంపైనే సందేహాలు ఉన్నాయి. దీనికి సమాధానం రావాలంటే ఐపీఎల్ మొదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. కోహ్లీ కెరీర్‌కు సంబం ధించి ఈ టోర్నమెంట్ ఇప్పుడు కీలకంగా మారింది. ఐపీఎల్ తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆర్సీబీ ఆడనుంది. సీనియర్ ఆటగాడిగా జట్టును నడిపించడం... బ్యాటింగ్‌లో రాణించి టీ20 ప్రపంచకప్ జట్టులో స్థానానికి బలమైన 'పోటీదారుగా మారడం కోహ్లీ ముందున్న లక్ష్యాలు. 35ఏళ్ల విరాట్ చివరి సారిగా 2022లో అఫ్గా నిస్థాన్‌తో జరిగిన పొట్టి సిరీస్‌లో ఆడాడు. అందులో రెండు మ్యాచుల్లో కేవలం 29 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత మరే అంతర్జాతీయ టీ 20 మ్యాచ్ ఆడలేదు. ఇదొక్కటే అభిమానులను కొంచెం ఆందోళనకు గురిచేస్తోంది.ఈనేపథ్యంలో తనపదును ఏమా త్రం తగ్గలేదనిసెలక్టర్లకు సంకేతాలుపంపేందుకు ఐపీఎల్ సరైన వేదిక.

అంతర్జాతీయ టీ 20ల్లో 4000 పరుగులు చేసిన ఏకైక క్రికెటర్ కోహ్లీనే. ఇప్పటి వరకు 117 మ్యాచ్‌లు ఆడి 4037 రన్స్ చేశాడు. అతడి సగటు 51.75 కాగా... స్ట్రైక్ రేట్ 138.15. ఈ ఫార్మాట్లో శతకాలు చేసిన ఐదుగురు భారతీయుల్లో విరాట్ ఒకడు.

ముఖ్యంగా కోహ్లీ లాంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నా. ఆర్సీబీ విషయంలో అభిమానులకు ఎప్పుడూ నిరాశే మిగులుతోంది. ఈ జట్టు మూడు సార్లు ఫైనల్స్‌లో ఓటములను మూటగట్టుకుంది.ఈసారి కింగ్ జట్టుకు ట్రోఫీని అందిస్తాడని అభిమా నులు ఆశిస్తున్నారు. అతడు మరో ఆరు పరుగులు సాధిస్తే మెత్తమ్మీద టీ 20 ఫార్మాట్‌లో 18000 రన్స్ చేసిన ఆరో ఆటగాడిగా ఘనత సాధిస్తాడు.

# ఐపీఎల్.. లీగ్ చరిత్రలో అత్యధికసార్లు ప్లేఆఫ్స్ చేరిన జట్లు ఇవే!

ఐపీఎల్-2024 సీజన్ కోసం క్రికెట్ అభి మానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య జరిగే మ్యాచ్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఛాంపి యన్‌గా నిలవడానికి పది జట్లూ సర్వశక్తులు ఒడ్డ తాయి. కానీ, కొన్ని మాత్రమే టాప్-4లో నిలిచి టైటిల్ రేసులో నిలబడతాయి. మరి లీగ్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధికసార్లు ప్లేఆఫ్‌కు చేరిన జట్లే వో ఓ సారి చూస్తే...

### చెన్నై సూపర్ కింగ్స్

ఐపీఎల్లో అత్యధికసార్లు ప్లేఆఫ్స్ ఆడిన జట్టు చెన్నై సూపర్ కింగ్స్. 14 సీజన్లలో లీగ్‌లో పాల్గొ న్న సీఎస్కే రికార్డుస్థాయిలో 12సార్లు ప్లేఆఫ్స్‌కు చేరింది. 2020, 2022లో మాత్రమే ఆ జట్టు టాప్-4లో నిలవలేదు. అత్యధిక(10) సార్లు ఫైన ల్స్ ఆడిన రికార్డు చెన్నై పేరిటే ఉంది. ఐదు సార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపి యన్‌గా నిలిచింది. ఐదుసార్లు (2008, 2012, 2013, 2015, 2019) రన్నరప్ సరిపెట్టుకుంది. 2009లో సెమీఫైనల్లో రాయల్ చాలెంజర్స్ బెంగ ళూరు చేతిలో ఓడి పోయింది. 2014లో రెండో క్వాలిఫయర్‌లో పంజాబ్ చేతిలో ఓడి మూడో స్థానంలో నిలిచింది. ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యం లో రెండు సీజన్లలో (2016, 2017) సీఎస్కేపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే..

### ముంబై ఇండియన్స్

ఐపీఎల్లో ఎక్కువసార్లు ప్లేఆఫ్స్ చేరిన రెండో జట్టు ముంబయి ఇండియన్స్. ఇప్పటివరకు 16 ఎడిషన్లలో బరిలోకి దిగిన ముంబయి.. 10సార్లు ప్లేఆఫ్‌కు చేరిఆరుసార్లు ఫైనల్సుకు దూసుకెళ్లింది. 2013, 2015,2017, 2019, 2020లో టైటిల్ గెలుచుకుంది. ఈ ఐదు టైటిళ్లు రోహిత్ శర్మ సారథ్యంలో వచ్చినవే. 2010లో మాత్రమే చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడి రన్నరప్ గా నిలిచింది. 2011లో మూడో స్థానం, 2012, 2014, 2028లో నాలుగో స్థానంలో నిలిచింది. ఎక్కువసార్లు (5) చాంపియన్‌గా నిలిచిన తొలి జట్టు ముంబయే. 2023లో సీఎస్కే ఛాంపియన్ గా నిలిచి ఐదుసార్లు టైటిల్ అందుకున్న రెండో జట్టుగా నిలిచింది.

### రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

ఐపీఎల్లో విశేషమైన అభిమానగణం ఉన్న జట్ల లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. జట్టు నిండా ప్రతిభావంతమైన ఆటగాళ్లున్నా ఆ జట్టుకు ఇప్పటివరకు టైటిల్ కల నెరవేరలేదు. ఆర్సీబీ ఇప్పటివరకు 16 సీజన్లలో పాల్గొని ఎనిమిదిసార్లు ప్లేఆఫ్స్‌కు చేరింది. మూడుసార్లు ఫైనల్స్ చేరి చివరి మెట్టుపై బోల్తాపడింది. 2009లో డెక్కన్ చార్జర్స్, 2011లో సీఎస్కే, 2016లో సన్‌రైజర్స్ చేతిలో ఓటమిపాలై రన్నరప్ తో సరిపెట్టుకుంది. 2010, 2015, 2022లో 3వ స్థానం, 2020, 2021లో నాలుగో స్థానంలో నిలిచింది.

### కోల్‌కతా నైట్ రైడర్స్

ఐపీఎల్‌లో ప్రమాదకరమైన జట్లలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఒకటి. ఈ టీమ్ తనదైన రోజు ఎంత టి బలమైన జట్టునైనా మట్టికరిపించగలదు. ఇప్ప టి వరకు 16 సీజన్లు ఆడి 7 సార్లు ప్లేఆఫ్స్‌కు చేరింది. మూడుసార్లు ఫైనల్స్‌కు వెళ్లి రెండుసార్లు చాంపియన్‌గా నిలిచింది. గంభీర్ సారథ్యంలో 2012 ఫైనల్లో సీఎస్కేను,2014 ఫైనల్లో పంజాబ్ ను ఓడించి టైటిలు అందుకుంది. 2021 ఫైనల్లో సీఎస్కే చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 2017,2018లో 3వ స్థానం.. 2011, 2016లో నాలుగో స్థానంలో నిలిచింది.

### సన్‌రైజర్స్ హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటివరకు 11 సీజన్లలో పాల్గొని ఆరుసార్లు ప్లేఆఫ్స్‌కు చేరింది. డేవిడ్ వార్నర్ సారథ్యంలో ఆరెంజ్ ఆర్మీ 2016 ఫైనల్లోలో ఆర్సీబీని ఓడించి తొలి టైటిలును అందుకుంది. 2018లో కేన్ విలియమ్సన్ కెప్టెన్సీ లో సన్‌రైజర్స్ అద్భుతంగా ఆడి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఫైనల్లో మాత్రం నిరాశే ఎదురైంది. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడి రన్నరప్ తో సరిపెట్టుకుంది. 2020లో మూడో స్థానం, 2013, 2017, 2019లో నాలుగో స్థానంలో నిలిచింది.

### ఢిల్లీ క్యాపిటల్స్

ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటివరకు 16 సీజన్లలో బరిలోకి దిగి ఆరుసార్లు ప్లేఆఫ్స్ లోకి ప్రవేశించింది. ఈ జట్టు ఒకే ఒక్కసారి (2020) ఫైనల్‌కు చేరింది. ముంబయి ఇండియన్స్ తో జరిగిన తుదిపోరులో ఓటమిపాలై రన్నరప్ గా నిలిచింది. 2009, 2012, 2019, 2021లో మూడో స్థానం, 2008లో నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. ఇక.. ఇతర జట్లలో అత్యధికంగా రాజస్థాన్ రాయల్స్ 14 ఎడిషన్లలో పాల్గొని ఐదుసార్లు ప్లేఆఫ్స్‌కు చేరింది. గుజరాత్ టైటాన్స్, లఖ్‌నవ్ సూపర్ జెయింట్స్ ఆడిన రెండు సీజన్లలోనూ ప్లేఆఫ్స్‌కు చేరాయి.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ 16 సీజన్లలో ఆడి రెండుసార్లు మాత్రమే ప్లేఆఫ్స్‌కు వచ్చింది. 2014లో కేకేఆర్ చేతిలో ఓడి రన్నరప్ గా నిలిచింది. 2008లో మూడో స్థానం దక్కించుకుంది.

# నేడే ఎన్నికల షెడ్యూల్

## మధ్యాహ్నం 3 గంటలకు ప్రకటించనున్న ఈసీ

**ఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికలకు శనివారం (మార్చి 16) నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే... ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 10వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ... స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది.




మే 29న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్- మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

## ఎన్నికల బాండ్లపై పూర్తి వివరాలేవీ?

# ఎస్‌బీఐపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం

**ఢిల్లీ:** ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్ పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. దీనిపై ఆ బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది. ఎన్నికల బాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను ఎస్‌బీఐ తమకు సమర్పించలేదని ఈసీ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బ్యాంకుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. "బాండ్ల నంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికి ఎంత ఇచ్చారన్నది స్పష్టంగా తెలియడం లేదు. అన్ని వివరాలను వెల్లడించాలని మేం తీర్పులోనే పేర్కొన్నా... మీరు ఎందుకు ఇవ్వలేదు" అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా తమ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బీఐని ఆదేశించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారం నాటికి ఈసీకి అందజేయాలని స్పష్టం చేసింది. బాండ్ల నంబర్లతో రాజకీయ పార్టీలకు ఏ దాత ఎంత విరాళం ఇచ్చారనేది తెలుస్తుంది. ఎన్నికల బాండ్లపై మార్చి 11న ఇచ్చిన తీర్పును కొంత సవరించాలని కోరుతూ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు జారీ అయిన బాండ్లు, వాటిని ఎన్‌క్యాష్ చేసుకున్న రాజకీయ పార్టీల వివరాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఈసీ గతంలో రెండు సార్లు సీల్డ్ కవర్‌లో సమర్పించింది. అయితే, ఇటీవల ఏప్రిల్ 19 నుంచి ఫిబ్రవరి 15 వరకు గత ఐదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఈసీకి అందజేయాలని




ఎస్‌బీఐని ఆదేశించిన సుప్రీం... అంతకంటే ముందు నాటి బాండ్ల వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఈసీకి సూచించింది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం కోర్టుకు ఆశ్రయించింది. "గోప్యతను పాటించేందుకు నాటి బాండ్ల డాక్యుమెంట్లను మేం సీల్డ్ కవర్‌లో సమర్పించాం. వాటికి సంబంధించి ఇప్పుడు మా వద్ద ఎలాంటి కాపీలు లేవు. వాటిని తిరిగి ఇవ్వండి" అని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. గతంలో ఈసీ ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఆ తర్వాత ఒరిజినల్ డాక్యుమెంట్లను ఈసీకి ఇవ్వాలని సూచించింది. వాటిని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## విరాళాలకు, ఈడీ దాడులకు సంబంధం లేదు: నిర్మలా సీతారామన్

**ఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన వివరాలు బహిర్గతం అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల సంఘానికి వివరాలు సమర్పించగా... వాటిని ఈసీ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. అయితే, ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయని పలువురు గుర్తు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో దీనిపై మాట్లాడారు. విరాళాలకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దాడులకు సంబంధం ఉందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాగానం అంటూ నిర్మలా సీతారామన్ కొట్టి పారేశారు.



"ఈడీ... కంపెనీల తలుపులు తడితే తమను తాము రక్షించుకోవడానికి ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశారనుకోవడం ఊహాగానమే అవుతుంది. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన తర్వాత కూడా ఈడీ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి కదా! దాన్నేమనాలి? " అని ఆమె ప్రశ్నించారు. "ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చిన విరాళాలు మొత్తం భాజపాకే వెళ్లాయని చాలా మంది భావిస్తున్నారు. భాజపాతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీలకు కూడా వెళ్లాయి కదా!" అని సీతారామన్ అన్నారు. పూర్తి వివరాలు సమర్పించాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించింపడం గురించి ప్రస్తావించగా... ప్రస్తుతం ఆ అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు.

కోర్టు అడిగిన వివరాల సంగతి ఎస్‌బీఐ చూసుకుంటుందన్నారు. ఎన్నికల బాండ్ల స్కీమ్ గురించి మాట్లాడతూ.. గత వ్యవస్థలోనూ లోపాలు ఉన్నాయి కదా అని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. తనకంటే ముందు ఆర్థిక మంత్రిగా పనిచేసిన అరుణ్‌జైట్లీ మునుపటి కంటే మెరుగైనదిగా భావించి ఈ ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు కొనుగోలు చేసిన బాండ్లు నేరుగా రాజకీయ పార్టీల ఖాతాల్లోనే పడుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని అడ్డుకోలేం: సుప్రీంకోర్ట్



**ఢిల్లీ:** కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు ఎన్నికల కమిషనర్‌ల నియామకాలను నిలిపివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సీఈసీ, ఈసీల నియామకం కోసం ఏర్పాటైన ప్రధాని నేతృత్వంలోని కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించారని, సీజేఐ లేని కమిటీ చేపట్టిన ఈ నియామకాలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రధాని నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధూలను గురువారం నూతన ఎన్నికల కమిషనర్‌లుగా నియమించింది. గతంలో జ్ఞానేశ్ కుమార్ కేంద్ర సహకార శాఖ కార్యదర్శిగా, సంధూ ఉత్తరాఖండ్ చీఫ్ సెక్రెటరీగా పని చేసి రిటైర్ అయ్యారు. జ్ఞానేశ్ ఫిబ్రవరిలో, సంధూ జనవరిలో పదవీ విరమణ చేశారు. ఎన్నికల కమిషనర్‌లు అనూప్‌చంద్ర పాండే ఈ ఏడాది ఫిబ్రవరి 14న, అరుణ్ గోయెల్ మార్చి 8న తమ పదవులకు రాజీనామా చేయడంతో కేంద్ర ఎన్నికల సంఘంతో సీఈసీ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ నేపథ్యంలో గురువారం సెలక్షన్ కమిటీ సమావేశమై ఇద్దరు మాజీ ఐఏఎస్ అధికారులను నూతన ఎన్నికల కమిషనర్‌లుగా నియమించింది. శుక్రవారం ఉదయం ఆ అధికారులిద్దరూ నూతన ఎన్నికల కమిషనర్‌లుగా బాధ్యతలు కూడా చేపట్టారు. ఆ తర్వాత లోక్‌సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ ప్రకటన చేసింది. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఆ ప్రెస్ మీట్‌లోనే ఆయా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.


## ఈఎంవీల పనితీరుపై విచారణను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**ఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల పనితీరులో అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ దాఖలైన ఓ పిటిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఊహాజనితమైన ఆరోపణలతో



దాఖలైన పిటిషన్‌ను విచారించలేమన్న న్యాయస్థానం... ప్రతీ విధానంలో సానుకూల, ప్రతికూల అంశాలుంటాయని అభిప్రాయ పడింది. ఈవీఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తంచేస్తూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది. "ఎన్ని పిటిషన్లు స్వీకరించాలి? వీవీప్యాట్‌లకు సంబంధించి ఇటీవలే ఓ పిటిషన్ దాఖలైంది. ఊహాజనితమైన ఆరోపణలపై మేం ముందుకు వెళ్లలేం. ప్రతీ విధానానికి ప్లస్, మైనస్ పాయింట్లు ఉంటాయి. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్‌ను స్వీకరించలేం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ లేవనెత్తిన అంశం ఇప్పటివరకు 10కి పైగా కేసుల్లో పరిశీలించామని, మరికొన్ని పరిశీలనలో ఉన్నాయని తెలిపింది.

## 15 మంది భారత్ జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక



**కొలంబో:** తమ దేశ సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపిస్తూ భారత్‌కు చెందిన 15 మంది జాలర్లను శ్రీలంక నౌకాదళం శుక్రవారం అరెస్టు చేసింది. ఉత్తర జాఫ్నా ద్వీప సమీపంలోని కరైనగర్ తీరంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. తదుపరి విచారణ కోసం వారిని ఫిషింగ్ డైరెక్టరేట్‌కు అప్పగించినట్లు తెలిపింది. కొద్దిరోజుల క్రితం భారత జాలర్లు తమ పరిధిని దాటి శ్రీలంక జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగిస్తున్నారని ఆ దేశ జాలర్లు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. తమ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు శ్రీలంక నౌకాదళం 16 బోట్లను జప్తు చేయడంతోపాటు 225 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాదిలో ఇది ఆరో ఘటన. జనవరిలో రెండు సార్లు, ఫిబ్రవరిలో మూడుసార్లు భారత జాలర్ల అరెస్టులు చోటుచేసుకున్నాయి. భారత్ - శ్రీలంకల మధ్య చేపలవేట వివాదం ఎంతోకాలంగా నెలకొంది. తమిళనాడు, శ్రీలంకను వేరు చేసే పాక్ జలసంధిలో మత్స్యసంపద సమృద్ధిగా ఉంది. ఇక్కడ చేపల వేటకు వెళ్లిన భారత జాలర్లను గతంలో పలుమార్లు శ్రీలంక అధికారులు అరెస్టు చేయడమేగాక, వారిపై కాల్పులు జరిపిన సందర్భాలున్నాయి. 2023లో శ్రీలంక నేవీ సిబ్బంది 240 మంది భారతీయ మత్స్యకారులను అదుపులోకి తీసుకుంది.

## సీఏఏ అమలును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం: అమెరికా



వాషింగ్టన్: పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు ఇటీవల కేంద్ర సర్కారు నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికా తన నిర్ణయాన్ని ప్రకటించింది. సీఏఏ అమలును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపింది. మార్చి 11వ తేదీన రిలీజైన సీఏఏ నోటిఫికేషన్ పట్ల ఆందోళనగా ఉందని విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు. సీఏఏను ఎలా అమలు చేస్తారన్న విషయాన్ని పరిశీలిస్తున్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని మతాలకు స్వేచ్ఛ ఉంటుందని మిల్లర్ తెలిపారు. వివక్షకు గురైన మైనార్టీలకు సీఏఏ ద్వారా రక్షణ కల్పించనున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌కు చెందిన మైనార్టీలకు సీఏఏ ద్వారా రక్షణ కల్పించనున్నట్లు షా తెలిపారు.

# యుద్ధం వేళ పాలస్తీనాకు కొత్త ప్రధాని

## - సలహాదారుడినే ప్రధానిగా నియమించిన అధ్యక్షుడు



పాలస్తీనా : పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన వద్ద సుదీర్ఘ కాలంగా సలహాదారుగా పనిచేస్తున్న మొహ మ్మద్ ముస్తఫాను పాలస్తీనా అథారిటీకి కొత్త ప్రధానిగా నియమించారు. ఇజ్రాయెల్‌పై దాడి అనంతరం పాలస్తీనాకు ప్రధానిగా ఉన్న మొహమ్మద్ శతాయే ఫిబ్రవరిలో రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రధాని పేషీకి సంబంధించిన నిర్ణయాలు అధ్యక్షుడే తీసుకుంటూ వచ్చారు.

అయితే, పూర్తి స్థాయిలో ఓ ప్రధానిని నియమించాలని భావించిన అధ్యక్షుడు మహమూద్.. తన వద్ద సలహాదారుగా పనిచేస్తున్న ముస్తఫాకు ప్రధాని బాధ్యతలు అప్పగించారు. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలని ఒత్తిడి నెలకొన్న నేపథ్యంలో ఈ నియామకాన్ని చేపట్టారు. అయితే, కొత్త ప్రధాని అధికారాలు ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో చాలా పరిమితంగానే ఉండనున్నాయి. ధ్వంసమైన గాజా స్ట్రిప్ పునర్నిర్మాణం, పలు వ్యవస్థల సంస్కరణల బాధ్యతలను ప్రధానికి అప్పగించనున్నట్లు తెలిసింది.

2007 నుంచి గాజా స్ట్రిప్ హమాస్ నియంత్రణలోకి వెళ్లగా.. వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనా అథారిటీ అధికారంలో ఉంది.

# ఆహారం అర్థిస్తున్న వారిపై కాల్పులు..

## - 29 మంది మృతి



గాజా : ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంతో పాలస్తీనాలోని గాజా స్ట్రిప్ లో విధ్వంసం నెలకొంది. ఓ వైపు పౌరుల మరణాలు, మరోవైపు ఆకలి కేకలతో గాజాలో పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడి ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. యుద్ధానికి కేంద్రంగా మారిన ఈ ప్రాంతంలో తాజాగా ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆహారం కోసం వేచి చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ సైనికులు కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ కాల్పుల ఘటనలో సుమారు 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా మంది పౌరులు ఆహారం కోసం ఉత్తర గాజా రౌండ్‌అబౌట్ వద్ద ట్రక్కు కోసం వేచి ఉన్నట్లు తెలిపింది. ఆ సమయంలో ఇజ్రాయెల్ దళాలు ఒక్కసారిగా కాల్పులకు పాల్పడినట్లు పేర్కొంది. ఈ ఘటనలో 29 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారుగా 150 మందికిపైగా గాయాలపాలైనట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పేర్కొంది.

మరోవైపు ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఆసుపత్రికి వస్తున్న క్షతగాత్రులను పర్యవేక్షించడం సాధ్యం కావడం లేదని.. సరైన వసతులు, ఔషధాలు లేవని వెల్లడించింది. గాజా ఉత్తర భాగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడంతో వేలాది మంది సామాన్య పౌరులు మానవతా సాయం కోసం వేచిచూస్తున్నారని తెలిపింది. అలాంటి వారిని ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించింది. యుద్ధంతో తీవ్రంగా నష్టపోయిన గాజా ప్రజలను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు మానవతా సాయం చేసేందుకు ముందుకొస్తున్నాయి. రోడ్డు, వాయు, సముద్రం మార్గాల ద్వారా ఆహారాన్ని అందజేస్తున్నాయి. మరోవైపు దాదాపు 200 టన్నుల ఆహార పదార్థాలతో సిప్రస్ నుంచి ఓ భారీ నౌక గాజాకు బయల్దేరింది.

# రష్యన్ ఆయిల్ టైకూన్ అనుమానాస్పద మృతి

## – ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత నాలుగో ఘటన



రష్యా : రష్యాలోని రెండో అతిపెద్ద చమురు కంపెనీ లుకోయిల్ లో అనుమానాస్పద మరణాలు కొనసాగుతున్నాయి. తాజాగా కంపెనీలో మరో కీలక అధికారి ఒకరు ప్రాణాలు కోల్పోయాడు. కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ విటాలీ రాబర్ట్స్ (53) తన కార్యాలయంలో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించాడు. మార్చి 12న రాబర్ట్స్ మరణించినట్లు రష్యన్ మీడియా నివేదించింది. తన కార్యాలయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపింది. అయితే, అతడి మరణానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. కొన్ని స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. రాబర్ట్స్ తన మరణానికి ముందు తలనొప్పిగా ఉందని, అందుకోసం మందులు అడిగినట్లు తెలిసింది. ఆ తర్వాత కార్యాలయంలోని తన గదిలోకి వెళ్లి అతడు ఎంతసేపటికీ బయటకు రాలేదు. ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వలేదు. దీంతో ఉద్యోగులు రాబర్ట్స్ గదిలోకి వెళ్లి చూడగా.. అతడు ఉరేసుకొని శవమై కనిపించాడు. రాబర్ట్స్ లుకోయిల్ సంస్థలో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్నట్లు తెలిసింది. కాగా, ఫిబ్రవరి 24, 2022న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన నాటి నుంచి లుకోయిల్ సంస్థలో ఇది నాలుగో అనుమానాస్పద మరణం. అంతకుముందు మే 2022లో లుకోయిల్ టాప్ మేనేజర్ 43 ఏళ్ల అలెగ్జాండర్ సుబోటిన్ మైటిష్చి పట్టణంలోని తన ఇంటి బేస్‌మెంట్‌లో అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అప్పట్లో అతను గుండెపోటుతో మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఆ తర్వాత సెప్టెంబర్ 2022లో కంపెనీ మాజీ చైర్మన్ రవిల్ మగనోవ్ (67) మాస్కోలోని సెంట్రల్ క్లినికల్ హాస్పిటల్‌లో కిటికీ నుండి పడి మరణించాడు. అప్పుడు కూడా అతడి మరణానికి గల కారణాలు తెలియలేదు. 2023 అక్టోబర్‌లో కంపెనీ డైరెక్టర్ల బోర్డు చైర్మన్ వ్లాదిమిర్ నెక్రాసోవ్ గుండెపోటుతో మరణించాడు.

వీరే కాదు రష్యాలో పుతిన్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన అనేకమంది రష్యా రాజకీయ నాయకులు, బిలియనీర్లు, పారిశ్రామికవేత్తలు, రిపోర్టర్లు ఒకరి తర్వాత ఒకరు అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పటి నుంచి సుమారుగా 20 మంది చనిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# రేపటి వరకు జరగనున్న రష్యా అధ్యక్ష ఎన్నికలు

మాస్కో : రష్యాలో దేశాధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. తూర్పు ప్రాంతంలో ఇప్పటికే పోలింగ్ మొదలైనట్లు తెలుస్తోంది. దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈసారి ముగ్గురు ప్రధాన ప్రత్యర్థుల్ని ఎదుర్కొంటున్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలకు దేశవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలు ఓపెన్ అయ్యాయి. మూడు రోజుల పాటు అంటే ఆదివారం వరకు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్ష హోదా కోసం నలుగురు పోటీపడుతున్నారు. ఆరేళ్ల పాటు ప్రభుత్వ పాలన ఉంటుంది.

పుతిన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. లిబరల్ డెమోక్రటిక్ పార్టీ నేత లియోనిడ్ స్లట్స్కీ, కమ్యూనిస్టు నేత నికోలే కరిటొనోవ్, లిబరల్ సెంట్రిస్టు వాదిస్లావ్ దవనకోవ్ పోటీలో ఉన్నారు. 2020లో రాజ్యాంగ సంస్కరణ తర్వాత రష్యాలో జరుగుతున్న తొలి దేశాధ్యక్ష ఎన్నికలు ఇవే. ఆరేళ్ల పదవీ కాలంతో జరిగే ఈ ఎన్నికల్లో ఓ అభ్యర్థి రెండు సార్లు దేశాధ్యక్ష పదవిని చేపట్టవచ్చు అన్న మార్పులతో రాజ్యాంగాన్ని సంస్కరించారు. కొంత మంది ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా తమ బ్యాలెట్లను వాడుకున్నారు.రష్యా రీసర్చ్ సెంటర్ ప్రకారం ఈసారి ఎన్నికల్లో 70 శాతం పైనే ఓటింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రిమోట్ ప్రాంతాల్లో ఇప్పటికే ఎర్లీ ఓటింగ్ ముగిసింది. 20 లక్షల మంది ఇప్పటికే ఓట్లు వేశారని అధికారుల ద్వారా తెలుస్తోంది.

